# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 62 | హైదరాబాద్ | బుధవారం 20-08-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

రిషి సునాక్‌కు హత్య బెదిరింపులు.. యువకుడికి జైలుశిక్ష

## నేటి భారతం...

- మీరు ఎవరినైనా పలుకరించేటప్పుడు..
- వారి యోగ క్షేమాలు తెలుసుకునేటప్పుడు..
- ఒక పూల గుత్తి, లేక పండ్లు, ఒక కానుక ఇచ్చి
- పలుకరిస్తుంటారు.. కానీ అది కరెక్ట్ కాదు..
- వారికి మీరు ఒక పుస్తకం ఇవ్వండి..
- ఆ పుస్తకం వారిలో ఒక మంచి మార్పు తెస్తుంది..
- చదవడం కంటే మించిన ఆనందం ఇంకొకటి లేదు..
- విజ్ఞానం కంటే బలమైనది ఏదీ ఈ లోకంలో లేదు..
- అందుకే ప్రతి రాష్ట్రం సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి..

– నరేంద్ర మోడీ, భారత ప్రధాని..

## చంద్రబాబు, జగన్, పవన్ కల్యాణ్‌లకు విజ్ఞప్తి చేస్తున్నా..

### : రేవంత్ రెడ్డి కీలక సూచన



- ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగువాడిని గెలిపించుకుందామని పిలుపు
- పీవీ తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చుండబెట్టే అవకాశం వచ్చిందని వ్యాఖ్య
- తెలుగు రాష్ట్రాలకు చెందిన పార్టీలు ఇండియా కూటమి అభ్యర్థికి మద్దతివ్వాలని విజ్ఞప్తి

11లో



## ఓ వ్యక్తి తిరుమల శ్రీవారికి 121 కిలోల బంగారం ఇస్తున్నాడు

- మంగళగిరిలో పీ4 సభ
- హాజరైన సీఎం చంద్రబాబు
- ఓ అజ్ఞాత భక్తుడి గురించి వెల్లడించిన వైనం

11లో



11లో


## కాళేశ్వరం కమిషన్ నివేదిక..

### హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్లు
- పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదన్న కేసీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపణ

## సింధు జలాల ఒప్పందం

### : నెహ్రూపై మరోసారి విరుచుకుపడ్డ ప్రధాని మోదీ



11లో

## మహానగర అభివృద్ధికి.. అడ్డుగోడగా నిలుస్తున్న జీ.హెచ్.ఎం.సి. అవినీతి



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.. ఈ నగరంలో జీవిస్తున్నామని గర్వంగా చెప్పకోవడం తప్ప.. ఇక్కడి జీవితాలు అగమ్యగోచరంగా ఉంటున్నాయి.. ఇది నమ్మలేని నిజం.. అక్షర సత్యం.. మన జీవన గమనంలో ప్రతి రోజూ ఎదో ఒక ప్రభుత్వపరమైన అంశాలు ఎదురవుతుంటాయి.. ప్రతి చిన్న విషయానికీ అవసరమైన సర్టిఫికెట్లు కావాల్సి వస్తుంది.. ఒక స్థలం కొనాలన్నా.. ఒక్క చిన్న ఇల్లు కట్టుకోవాలన్నా ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి.. అయితే జీ.హెచ్.ఎం.సి. అందించే సేవలు మన అవసరాలను సులభతరం చేస్తుంటాయి.. ఈ సేవలన్నీ పూర్తిగా ఉచితంగా లేక నామమాత్రపు రుషముతో మనం పొందవచ్చు.. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు.. మనం ప్రతి విషయంలోనూ చెల్లించే పన్నులతో జీత భత్యాలు తీసుకుంటూ మనకు అవసరమైన సేవలు అందించాల్సిన బల్దియా సిబ్బంది గతితప్పి అక్రమ సంపాదనకు మరిగి మన దగ్గర లంచాలు ఆశిస్తున్నారు.. ఇది హేయమైన చర్య.. చట్టపరంగా నేరం కూడా.. అయినాసరే వారి పద్ధతుల్లో ఎలాంటి మార్పు రావడం లేదు.. ఒక ఎవరైనా ఫిర్యాదు చేసినా నేరం నిరూపణ అయినా కేవలం సస్పెండ్ అవుతారు.. తిరిగి విధుల్లో చేరతారు.. కుక్కతోక వంకర అన్నట్లు మళ్ళీ అవినీతి మార్గాన నడుస్తారు.. ఎలాంటి ఫలితం ఉండదు.. లంచాలు తీసుకునే వారిని పూర్తిగా విధుల నుంచి తొలగించాలి.. కఠినంగా శిక్షించాలి అప్పడే కొంతైనా మార్పు వస్తుందనే అభిప్రాయం వెల్లడిస్తోంది " ఫోరం ఫార్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " ఈ విషయంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ.. ప్రభుత్వానికి సూచిస్తోంది..




- మసకబారిపోయిన ప్రతిష్టాత్మక జీ.హెచ్.ఎం.సి. ప్రతిష్ట..
- నగర ప్రజలకు అత్యున్నత సేవలు అందించేందుకు జీ.హెచ్.ఎం.సి. ఏర్పాటు..
- అధికారుల అవినీతితో మురికికూపంగా మారిపోయిన వైనం..
- సామాన్యులకు చుక్కలు చూపిస్తున్న జీ.హెచ్.ఎం.సి. యంత్రాంగం..

12లో

## మా అత్త గారి తర్వాత ఆవిడే మా కుటుంబ పెద్ద


- నందమూరి కుటుంబంలో విషాదం
- ఎన్టీఆర్ పెద్ద కోడలు పద్మజ కన్నుమూత
- పద్మజ భౌతికకాయానికి నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబు

11లో



## 'ఆ ఫేక్ యాప్‌తో జాగ్రత్త'..

'ఆ ఫేక్ యాప్‌తో జాగ్రత్త'..



11లో

భారతశక్తి®

# దేశగతిని మార్చనున్న ఖనిజాలు

ఓవైపు బంగారం.. మరో వైపు పెట్రోలియం .. ఈ రెండు దేశగతిని మార్చేయబోతున్నాయి. భారత దేశం 80 శాతం పెట్రోలియం ఉత్పత్తులు దిగుమతి చేసుకుంటుంది. కేవలం 20 శాతం మాత్రమే మన దేశంలో లభిస్తోంది. అలాగే బంగారం కూడా విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. ప్రపంచంలో బంగారం ఎక్కువగా వినియోగించే దేశాల్లో భారత్ ఒకటి. ఈ దిగుమతుల కారణంగా మన రూపాయి విలువ తగ్గుతోంది. విదేశా మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితిలో భారత ఆర్థిక వ్యవస్థకు ఊపిరిపోసేలా భారీ బంగారు నిల్వలను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జేఎస్ఐ) గుర్తించింది. ఇది దేశ ఆర్థిక రంగంలో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది. రాష్ట్రంలోని నాలుగు జిల్లాల్లో సుమారు 20 మెట్రిక్ టన్నుల బంగారు నిల్వలు ఉన్నట్లు అంచనా. ఇది బంగారం దిగుమతులపై ఆధారపడే భారత్‌కు ఊరట కలిగించే అంశం. ఒడిశా ప్రభుత్వం ఇప్పటికే మైనింగ్ పనులను ప్రారంభించి, త్వరలో వేలం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఒడిశాలోని నాలుగు జిల్లాల్లో 20 మెట్రిక్ టన్నుల బంగారు నిల్వలను గుర్తించింది. ఈ నిల్వలు దేశంలో బంగారం ఉత్పత్తిని పెంచి, విదేశీ దిగుమతులపై ఆధారపడే తీవ్రతను తగ్గించే అవకాశం ఉంది. భారత్ ఏటా భారీ మొత్తంలో బంగారాన్ని దిగుమతి చేస్తుంది. ఇది విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని పెంచుతుంది. అధికారిక గణాంకాలు ఇంకా అందుబాటులో లేవు. అయితే, ప్రాథమిక అంచనాల ప్రకారం బంగారు నిల్వలు 10 నుండి 20 మెట్రిక్ టన్నుల వరకు ఉండవచ్చని సూచిస్తున్నాయి. భారతదేశం మొత్తం బంగారు దిగుమతులతో పోలిస్తే ఇది చిన్నదే అయినప్పటికీ, దేశీయ బంగారు ఉత్పత్తిని పెంచే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు. ఒడిశా ప్రభుత్వం, ఒడిశా మైనింగ్ కార్పొరేషన్, ఊఎ ఈ ఆవిష్కరణను వాణిజ్యీకరించడానికి వేగంగా పనిచేస్తున్నాయి. దేవ్‌ఘర్ జిల్లాలోని మొదటి బంగారు మైనింగ్ బ్లాక్ వేలానికి సిద్ధమవుతోంది. నిక్షేపం నాణ్యత, దాని మైనింగ్ సామర్థ్యాన్ని నిర్ధారించడానికి ఉ3 నుండి ఉ2 స్థాయిల వరకు వివరణాత్మక డ్రిల్లింగ్, నమూనా సేకరణ జరుగుతోంది. ఈ బంగారు నిక్షేపాన్ని వాణిజ్యపరంగా తవ్వితే, స్థానిక ప్రాంతంలో మౌలిక సదుపాయాలు, ఉపాధి, సేవల విస్తరణకు వీలు కల్పిస్తుంది. భారతదేశం బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని కొంతవరకు తగ్గించవచ్చు. ఒడిశాను ఇనుప ఖనిజం, బాక్సైట్‌లకు మాత్రమే కాకుండా బంగారు కేంద్రంగా గుర్తించవచ్చు. ఒడిశాలో ఇప్పటికే భారతదేశంలోని క్రోమైట్‌లో 96శాతం, బాక్సైట్‌లో 52శాతం ఇనుప ఖనిజ నిల్వలు 33శాతం ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా బంగారు గనులు కూడా ఈ లిస్ట్‌లోకి వచ్చి చేరాయి. దర్యాప్తు, ప్రయోగశాల విశ్లేషణ తుది నివేదిక అందాల్సి ఉంటుంది. ఆ తర్వాత సాంకేతిక కమిటీల ద్వారా వాణిజ్య సాధ్యాసాధ్యాల మూల్యాంకనం చేస్తారు. పారదర్శక వేలం, పెట్టుబడి ఆకర్షణ. పర్యావరణ, సామాజిక ప్రభావ అధ్యయనం చేస్తారు. మొత్తంమీద ఒడిశాలో ఈ బంగారు నిక్షేపాల ఆవిష్కరణ భారతదేశ మైనింగ్ వ్యూహంలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించగలదు. స్థానిక ప్రజలకు ఆర్థికంగా వరం కాగలదు. స్థానిక ఉత్పత్తి ద్వారా ఈ భారం తగ్గవచ్చు. మైనింగ్ కార్యకలాపాలు స్థానికులకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి, ఒడిశా ఆర్థిక వృద్ధికి దోహదపడతాయి. ఒడిశా ప్రభుత్వం ఈ బంగారు నిల్వలను సద్వినియోగం చేసుకునేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. మైనింగ్ పనులు ప్రారంభించడంతోపాటు, త్వరలో వేలం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. పారదర్శకమైన వేలం విధానం ద్వారా సమర్థవంతమైన కంపెనీలకు మైనింగ్ హక్కులు కేటాయించడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చు. ఆధునిక మైనింగ్ సాంకేతికతలను ఉపయోగించడం ద్వారా ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. మైనింగ్ ఆదాయాన్ని ఒడిశాలో మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య రంగాల అభివృద్ధికి వినియోగించవచ్చు. భారత్ ప్రపంచంలో అతిపెద్ద బంగారం దిగుమతి దేశాల్లో ఒకటి. 2024లో భారత్ దాదాపు 800 మెట్రిక్ టన్నుల బంగారాన్ని దిగుమతి చేసినట్లు అంచనా. ఒడిశాలో 20 మెట్రిక్ టన్నుల నిల్వలు ఈ దిగుమతి భారాన్ని కొంతమేర తగ్గించవచ్చు. స్థానిక ఉత్పత్తి ద్వారా విదేశీ మారక ఖర్చు తగ్గడం వల్ల రూపాయి విలువ స్థిరీకరణకు దోహదం చేస్తుంది. స్థానిక ఉత్పత్తి పెరిగితే, దేశీయ మార్కెట్లో బంగారం ధరలు స్థిరంగా ఉండే అవకాశం ఉంది. భవిష్యత్తులో అధిక ఉత్పత్తి సాధ్యమైతే, భారత్ బంగారం ఎగుమతి దేశంగా మారే అవకాశం ఉంది.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ రణం

## 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ప్రకటన

విశాఖపట్టణం, ఆగస్టు 19,

విశాఖ స్టీల్ ప్లాంట్ చుట్టూ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ప్రైవేటీకరణ అంశం గత కొన్నేళ్లుగా కుదిపేస్తోంది. అయితే ఈ ప్లాంట్ విషయంలో మాత్రం కేంద్రం అనుసరిస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోంది. కొద్ది రోజుల కిందట కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ప్యాకేజీ ప్రకటించింది. దీంతో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అనేది జరగదని అంతా భావించారు. కూటమి నేతలు సైతం స్టీల్ ప్లాంట్ విషయంలో అనేక రకాలుగా భరోసా కల్పిస్తూ.. నమ్మకమైన ప్రకటనలు చేశారు. అయితే ఇటువంటి పరిస్థితుల్లో తాజాగా ఓ పరిణామం జరిగింది. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం పలు విభాగాలను ప్రైవేటు పరం చేసేందుకు టెండర్లు జారీచేసింది. దీంతో కార్మికులతో పాటు ఉద్యోగుల్లో టెన్షన్ మొదలైంది. ప్రైవేటీకరణ లో భాగంగానే ఇలా చేస్తున్నారన్న అనుమానాలు మొదలయ్యాయి. కార్మికులు,ఉద్యోగులు ఆందోళన బాట పడుతున్న నేపథ్యంలో ఒక్కో విభాగాన్ని ప్రైవేటుపరం చేయడంపై విస్మయం వ్యక్తం అవుతోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం అనుకున్నది సాధించి తీరుతుందని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ అనేది ఇప్పటిది కాదు. ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ చేసి తీరుతామని కేంద్రం పలుమార్లు స్పష్టం చేసింది. అదే సమయంలో వివరణ కూడా ఇచ్చింది. ఒకవైపు ప్రైవేటీకరణకు సంబంధించి ప్రకటనలు వచ్చాయి. మరోవైపు కేంద్ర మంత్రులు నేరుగా వచ్చి స్టీల్ ప్లాంట్ విషయంలో భరోసా ఇచ్చే ప్రయత్నాలు చేశారు. ప్లాంట్ ఉత్పత్తులకు సంబంధించి ఆర్థిక ప్యాకేజీ పదకొండు వేల కోట్ల రూపాయలను అందించింది కేంద్రం. దీంతో ప్రైవేటీకరణ అనేది నిలిచిపోయిందని అంతా భావిస్తున్న తరుణంలో ఆజాగా వెలువడిన ఒక నోటిఫికేషన్ సరికొత్త సమస్యను తెరమీదకు తెచ్చింది. అంచలంచెలుగా.. దశలవారీగా ప్లాంట్ ను ప్రైవేటు పరం దిశగా అడుగులు పడుతున్నట్లు స్పష్టమవుతోంది. కర్మాగారాన్ని రక్షిస్తామని యాజమాన్యం ఒక వైపు ప్రకటనలు చేస్తూనే ఉన్నా.. మరోవైపు దశలవారీగా విభాగాలను ప్రైవేటీకరించేందుకు సిద్ధపడుతుండడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది. స్టీల్ ప్లాంట్ లో చాలా రకాల విభాగాలు ఉంటాయి. అందులో ప్రస్తుతం 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ఉక్కు యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిపై ఉద్యోగులతో పాటు కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. యాళ్ల తరబడి నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తూ వచ్చారు. అయినా సరే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. ఒక పద్ధతి ప్రకారం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించేందుకు అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటివరకు కొన్ని విభాగాలను ప్రైవేటీకరించేందుకు వరుసగా నోటిఫికేషన్లు జారీచేసింది యాజమాన్యం. తాజాగా ఒకేసారి 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ప్రకటన విడుదల చేసింది. దీంతో కార్మికులతో పాటు ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. ఒకవైపు ప్లాంట్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెబుతోంది. ఇప్పుడు ఒక్కో విభాగాన్ని ప్రైవేటుపరం చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది. వాస్తవానికి ఎట్టి పరిస్థితుల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాదని కూటమి నేతలు హామీ ఇచ్చారు. కేంద్రంలో ఇప్పుడు తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామి. ఆపై పవన్ కళ్యాణ్ సైతం గుర్తింపు కలిగిన నాయకుడిగా ఉన్నారు. ఆయన సైతం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరిస్తే ఊరుకోమని హెచ్చరించారు కూడా. ప్లాంటు భవితవ్యం పై చాలా రకాలుగా హామీలు ఇచ్చారు. మరింత కష్టపడి ప్లాంట్ ఉత్పత్తిని కూడా పెంచాలని సూచించారు. దీంతో రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తున్నారు ఉద్యోగులతో పాటు కార్మికులు. ఇలా చేస్తున్న క్రమంలో ఒక్కో విభాగాన్ని ప్రైవేట్ పరం చేయడం మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు. ఒకవేళ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరిగితే కూటమి నేతలపై సైతం ఒత్తిడి పెరగడం ఖాయం. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# తాడిపత్రిలో టెన్షన్...

అనంతపురం, ఆగస్టు 19,

తాడిపత్రి నియోజకవర్గం ఎప్పుడూ వార్తల్లోనే ఉంటుంది. అక్కడ ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ నిత్యం రగులుతూనే ఉంటుంది. మాజీ ఎమ్మెల్యేలు పెద్దారెడ్డి, జేసీ ప్రభాకర్ రెడ్డిల మధ్య సవాళ్ల పర్వం నిత్యం నడుస్తూనే ఉంటుంది. ఈరోజుతో మొదలయిన యుద్ధం కాదిది. కొన్ని దశాబ్దాల నుంచి జరుగుతున్న వార్ కావడంతో దీనికి తెరపడే అవకాశం లేదన్నది వాస్తవం. అధికారంలో ఉన్నవాళ్లు రెచ్చిపోవడం, ప్రతిపక్షంలో ఉన్నవాళ్ల కొంత తగ్గుతుండటం ఇక్కడ మామూలుగానే కనపడుతుంది. 2019 ఎన్నికల వరకూ జేసీ కుటుంబానిదే తాడిపత్రిలో ఆధిపత్యం నడిచేది. అయితే ఆ ఎన్నికల్లో తొలిసారి అక్కడ వైసీపీ జెండా ఎగిరింది. కేతిరెడ్డి పెద్దారెడ్డి విజయం సాధించడంతో మొదలయిన యుద్ధం నేటికీ ముగియలేదు. మొన్నటి ఎన్నికల్లో జేసీ ప్రభాకర్ రెడ్డి కుమారుడు అస్మిత్ రెడ్డి ఎమ్మెల్యేగా తాడిపత్రిలో విజయం సాధించారు. ఇక అప్పటి నుంచి జేసీ ప్రభాకర్ రెడ్డి హవా మొదలయింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న కేతిరెడ్డి పెద్దారెడ్డి జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటిపై తన అనుచరులతో కలిసి దాడి చేయడమే కాకుండా ఫర్నీచర్ ను కూడా ధ్వంసం చేశారు. వాహనాలతో పాటు ఫర్నీచర్ ను కూడా తగులపెట్టారు. ఆ సమయంలో జేసీ ప్రభాకర్ రెడ్డి తాడిపత్రిలో లేరు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఎక్కువ సమయం జేసీ ప్రభాకర్ రెడ్డి కుటుంబం హైదరాబాద్ లోనే ఉండేది. ఇప్పుడు తాడిపత్రిలో జేసీ కుటుంబం చేతిలోకి మళ్లీ రావడంతో ఆయన ఇక పెద్దారెడ్డిని అడగుపెట్టనివ్వడం లేదు. తాడిపత్రికి వచ్చేందుకు అనేకసార్లు కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రయత్నించినా పోలీసులు శాంతి భద్రతల సమస్య పేరు చెప్పి అడ్డుకున్నారు. ఆయనను జిల్లాలోని వేరే ప్రాంతానికే పరిమితం చేశారు. అయితే పెద్దారెడ్డి మాత్రం హైకోర్టుకు వెళ్లి మరోసారి ఆదేశాలు తెచ్చుకున్నారు. పోలీసులే దగ్గరుండి పెద్దారెడ్డిని తాడిపత్రికి తీసుకెళ్లాలని, ఆయనకు భద్రతను కల్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. దీంతో నేడు తాడిపత్రికి పెద్దారెడ్డి చేరుకోనున్నారు. మరొకవైపు జేసీ ప్రభాకర్ రెడ్డి కూడా ఈరోజు తాడిపత్రిలో శివుడి విగ్రహాన్ని ఆవిష్కరించే కార్యక్రమాన్ని పెట్టారు. దీనికి పెద్దయెత్తున కార్యకర్తలు తరలి రావాలని కోరారు. దీంతో తాడిపత్రి లో టెన్షన్ నెలకొంది. పోలీసులు ఇద్దరి మధ్య నలిగిపోతున్నారు. కానీ మరోసారి పెద్దారెడ్డిని అడ్డుకోవడంతో ఆయన రాకపోవడంతో కొంత పరిస్థితులు సద్దుమణిగాయని పోలీసులు చెబుతున్నారు. మరోసారి జేసీ ప్రభాకర్ రెడ్డి దమ్ముంటే తాడిపత్రికి రా అని ఛాలెంజ్ విసిరారు.

# పడకేసిన అభివృద్ధే మైనస్

రాజమండ్రి, ఆగస్టు 19,

వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై పడిన ముద్రను చెరిపేసుకోవాల్సి ఉంది. ఒకేసారి ఆయన ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో నెంబర్ వన్ గా నిలిచిన జగన్ డెవలప్ మెంట్ విషయంలో మాత్రం వెనకపడ్డారనే చెప్పాలి. పోర్టులు, మెడికల్ కళాశాలలు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పాలనను ప్రజలకు చేరువ చేసినప్పటికీ ఆయనకు అభివృద్ధికి సంబంధించి మాత్రం బ్యాక్ బెంచ్ కే పరిమితమయ్యారు. ఆ ముద్రను మాత్రం చెరపేసుకోవాలని వైసీపీ కార్యకర్తలే కోరుతున్నారు. ముఖ్యంగా పారిశ్రామిక సంస్థలతో పాటు రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చి పెట్టడంలో ముందుండేలా ఎన్నికల హామీలను అమలు చేయాలని కూడా కార్యకర్తలు కోరుకుంటున్నారు.. తన ఆలోచనలు ఎలా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను కూడా అనుసరిస్తానని చెప్పగలగాలి. మొన్నటి ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కూడా ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వచ్చినప్పటికీ జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని చెప్పి ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నారు. అదే పంథాను జగన్ కూడా వచ్చే ఎన్నికల్లో అనుసరించి, ప్రజలకు వివరించగలిగితేనే ప్రజలు కూడా విశ్వసించే అవకాశముందని కార్యకర్తలు గట్టిగా నమ్ముతున్నారు. వచ్చే ఎన్నికల్లో హామీల విషయంలో ఎంత నిక్కచ్చిగా ఉంటారో అలాగే అభివృద్ధికి సంబంధించిన హామీలను కూడా జనం ముందుంచడంలో జగన్ ముందుండాలని క్యాడర్ కోరుకుంటుంది. ఒకరకంగా చెప్పాలంటే పోలవరం ప్రాజెక్టు విషయంలో జగన్ మనసులో మరో అభిప్రాయానికి తావులేదు. అదే సమయంలో రాజధాని అమరావతి విషయంలోనూ అదే స్టాండ్ ను బయటపెట్టగలగాలి. తాను అధికారంలోకి వచ్చినా అమరావతి రాజధాని నిర్మాణం కొనసాగుతుందని చెప్పాలి. అప్పుడే ప్రజలు విశ్వసిస్తారు. గతంలో మూడు రాజధానులంటూ చేసిన ప్రతిపాదనను మూడు ప్రాంతాల వారు విశ్వసించలేదనడానికి గత ఎన్నికల ఫలితాలే ఉదాహరణ. వచ్చే ఎన్నికల్లోనూ దానిపై ఏవీ మాట్లాడకోకుండా తప్పించుకోవాలని చూస్తే ముఖ్యంగా మధ్య, ఎగువ మధ్య తరగతి, కోస్తాంధ్ర ప్రజల నుంచి జగన్ ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్న హెచ్చరికలు సొంత పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. మరి జగన్ తన వాదనకే కట్టుబడి ఉంటారా? లేదా? అన్నది ఆయనకే వదిలేయాల్సి ఉంది

# బీఆర్ఎస్ మద్దతు బీజేపీ అడగలేదా?

హైదరాబాద్ ప్ర

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని జగన్ కు రాజ్ నాథ్ సింగ్ ఫోన్ చేశారని వైసీపీ వర్గాలు ప్రకటించుకున్నాయి. బీజేపీ వైపు నుంచి మాత్రం ఎలాంటి ప్రకటన లేదు. లోక్ సభలో నలుగురు, రాజ్యసభలో ఐదుగురు సభ్యులు వైసీపీకి ఉన్నారు. మరి బీజేపీ ఇప్పుడు.. భారత రాష్ట్ర సమితిని సంప్రదించలేదా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఇండియా కూటమితో సంబంధం లేని పార్టీలు, బీజేపీకి పరోక్షంగా అయినా మద్దతు పలుకుతున్న పార్టీలకు మరో దారి లేదు. అడిగినా అడగకపోయినా బీజేపీ కి మద్దతివ్వాల్సిందే. అయితే కనీసం అడిగారు కాబట్టి మద్దతిస్తున్నాం అని చెప్పుకోవడానికైనా ఇలా కాల్ వచ్చింది అని చెప్పుకోవచ్చని అనుకుంటున్నారు. కానీ బీఆర్ఎస్ వైపు నుంచి అలా ఫోన్ చేశారన్న లీక్ కూడా రాలేదు. నిజానికి భారత రాష్ట్ర సమితికి లోక్ సభలో ఎంపీలు లేరు. కానీ రాజ్యసభలో నలుగురు ఉన్నారు. నాలుగు ఓట్లు కీలకం కాకపోవచ్చు కానీ, ఓ పార్టీ ఇతర కూటమి వైపు పోకుండా ఉండాలని బీజేపీ చూసుకుంటుంది. ఇప్పటి వరకూ భారత రాష్ట్ర సమితి ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఎలాంటి ప్రకటన చేయలేదు. ప్రస్తుతం బీఆర్ఎస్ కు జాతీయ స్థాయిలో ఓ స్ట్రాటజీ తీసుకునే పరిస్థితి లేదు. పూర్తిగా తెలంగాణకే పరిమితవ్వాలని నిర్ణయించుకుంది. ఇప్పుడు బీజేపీని వ్యతిరేకించి, కాంగ్రెస్ ను సపోర్టు చేయలేరు. కాంగ్రెస్ ను వ్యతిరేకించి బీజేపీని సపోర్టు చేయలేరు. అందుకే ఉపరాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం కావాలని కోరుకుంటారు. ఒక వేళ ఎన్నిక జరిగితే రెండు పార్టీలకు దూరం అని ఎన్నికల్లో పాల్గొనకుండా ఉండే అవకాశం ఉంది.

# నేడు ప్రపంచ దోమల దినోత్సవం

## -దోమల నివారణకు ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రపంచ దోమల దినోత్సవాన్నిప్రతి సంవత్సరం ఆగస్టు 20 న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. ఆడ ఎనాఫిలిస్ దోమ వలన మానవులకి మలేరియా వ్యాధి వ్యాపిస్తుందనే విషయాన్ని కనుగొన్న సర్ రోనాల్డ్ రాస్ 1897 ఆగస్టు 20న కనుగొన్న సందర్భంగా ఆరోజును గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం ఆగష్టు 20న ప్రపంచ దోమల దినోత్సవం జరుపుతారు. దోమ.. పేరు లాగే చిన్నగా ఉంటుంది. కానీ, అది వేసే కాటుతో ఏటా లక్షలాది మరణాలు సంభవిస్తున్నాయి. ఆడ దోమ కుట్టి మలేరియా వ్యాధికి కారకురాలై.. ప్రజల్లో భయోత్పాతాన్ని సృష్టిస్తోంది. వానాకాలం వస్తే చాలు.. విజృంభిస్తూ మనుషుల ప్రాణాలు తోడేస్తోంది. ఎన్ని రకాల కాయిల్స్, మందులు వాడినా, చివరికి దోమ తెరలు కట్టుకున్నా ప్రయోజనం ఉండటం లేదంటేనే అర్థం చేసుకోవచ్చు.. పరిస్థితి ఎలా ఉందో. అయితే, ఇక్కడో విషయం చెప్పుకోవాలి. దోమల నివారణకు ప్రభుత్వ చర్యలేకాక, ప్రతి ఒక్కరూ తమ చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, మురుగునీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలి. వీటి కట్టడి కోసమే ఈ రోజును ఏటా నిర్వహిస్తున్నారు. అసలు ఆగస్టు 20నే ఎందుకంటే.. మలేరియా ఆడ అనాఫలిస్ దోమ కుట్టడంతో వ్యాపిస్తుంది.




మల, అరియా అనే రెండు ఇటాలియన్ పదాల కలయికతో మలేరియా అనే పదం పుట్టింది. దీనికి చెడ్డగాలి అనే అర్థం వస్తుంది. మలేరియా పరాన్నజీవి జీవిత చక్రాన్ని సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త ఈ రోజునే కనుగొన్నారు. దీంతో ఆయనకు 1902లో నోబెల్ బహుమతి లభించింది. రోనాల్డ్‌రాస్.. మలేరియా పరాన్న జీవికి ప్లాస్మోడియం అని పేరు పెట్టారు. దోమ మనిషిని కుట్టినపుడు మలేరియా పరాన్నజీవి మనిషి శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఈ క్రిమి స్పోరో జాయిట్స్‌గా మారుతుంది. అవి మీరో జాయిట్స్‌గా మారి కాలేయం, ఎర్రరక్త కణాలలోకి ప్రవేశిస్తాయి. మీరోజాయిట్స్ దశలో మలేరియా వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. వేపనూనెతో దోమలను ఇలా తరిమికొట్టండి...వేపనూనె, కొబ్బరి నూనెను సమపాళ్లల్లో తీసుకొని పడుకునే ముందు శరీరానికి అప్లై చేసుకోవాలి. అలా చేస్తే దాదాపు ఎనిమిది గంటల పాటు వేపనూనె ప్రభావంతో దోమలు మీ దరిచేరకుండా ఉంటాయి. దోమలను తరిమికొట్టేందుకు సహజపద్ధతులను పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వేపనూనె దోమల పాలిట శత్రువు, మస్కిటో కాయిల్స్, స్ప్రేల బదులు వేపనూనెను వాడితే దోమలను నివారణ సహజ పద్ధతులతోనే సాధ్యం అవుతుందని ప్రకృతి ప్రేమికులు పేర్కొంటున్నారు. అయితే వేపనూనెను దోమల నియంత్రణకు ఎలా వాడాలో చూద్దాం. ముందుగా వేపనూనె, కొబ్బరి నూనెను సమపాళ్లల్లో తీసుకొని పడుకునే ముందు శరీరానికి అప్లై చేసుకోవాలి. అలా చేస్తే దాదాపు ఎనిమిది గంటల పాటు వేపనూనె ప్రభావంతో దోమలు మీ దరిచేరకుండా ఉంటాయి. ముఖ్యంగా వేపనూనే శరీరానికి ఎలాంటి హానీ కలిగించదు. అలాగే వేప నూనె ప్రభావంతో దోమలు ఆ ప్రదేశం నుంచి దూరమవుతాయ. అయితే ఈ విషయాన్ని ప్రముఖ జర్నల్ ఆఫ్ అమెరికన్ మస్కిటో కంట్రోల్ అసోసియేషన్ జర్నల్ ప్రచురించడం విశేషం..అంతేకాదు వేపనూనెలో యాంటీ బ్యాక్టీరియా, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్, యాండీ ప్రోటోజోల్ గుణాలు ఉన్నాయి. అలాగే వేపనూనెలో కాస్త దూదిని ముంచి ఇంట్లోని ప్రతి గదిలో నాలుగు మూలలా పెడితే దోమలు ఆ గదిలోకి రావు. అలాగే నిలువఉన్న నీళ్లలో వేపనూనెను చల్లితే దోమలు వృద్ధిని అరికట్టవచ్చు.=

# జాతీయ అవార్డు విజేతలకు సీఎం రేవంత్ రెడ్డి సన్మానం

హైదరాబాద్, ఆగస్టు 19,భారతీయ సినిమా నిర్మాణానికి కేంద్రంగా హైదరాబాద్ ను నిలపాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలుగు సినిమా రంగం ప్రోత్సాహకానికి అవసరమైన చేయూతనందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. 71వ జాతీయ ఫిల్మ్ అవార్డుల్లో వివిధ విభాగాల్లో ఎంపికైన సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. సినిమా పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అవార్డు గ్రహీతలైన భగవంత్ కేసరి సినిమా డైరెక్టర్ అనిల్ రావిపూడి, హను మాన్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, హను మాన్ సినిమాకు విజువల్ ఎఫెక్ట్ కు సంబంధించి వెంకట్, శ్రీనివాస్, టీమ్ సభ్యులు, ఫైట్ మాస్టర్స్ నందు, పృథ్వీ, బేబి సినిమా డైరెక్టర్ సాయి రాజేశ్, సింగర్ రోహిత్ లను సన్మానించారు.

## బాసరలో గోదావరి ఉగ్రరూపం

నిర్మల్

ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు బాసర గోదావరి ఉగ్ర రూపం దాల్చింది. పుష్కర ఘాట్లు వరద నీటితో కళకళలాడుతున్నాయి. గోదావరి నది నిండుగా ప్రవహించటంతో రెవెన్యూ, పోలీసు అధికారులు భక్తులను లోపలికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

## చిన్నేటి వాగు లో వరద ఉధృతి

యాదాద్రి భువనగిరి

చిన్నేటి వాగులో రెండో రోజు వరద ఉధృతి కొనసాగుతోంది. భువనగిరి - బీబీనగర్ మండలాల మధ్య పలు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. అధికారులు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా బారికేడ్లు వేసి రాకపోకలను నిలిపివేసారు.

## జయకృష్ణ భార్య కన్నుమూత

హైదరాబాద్, ఆగస్టు 19,

నందమూరి కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. ఉమ్మడి ఏపీ మాజీ సీఎం, దివంగత నందమూరి తారక రామారావు పెద్ద కోడలు, నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ మంగళవారం (ఆగస్టు 19న) తెల్లవారుజామున కన్నుమూశారు. పద్మజ వయసు 73 సంవత్సరాలు కాగా, ఆమె గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడంతో నేటి తెల్లవారుజామున హుటాహుటీన ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో చికిత్స పొందుతూ నందమూరి పద్మజ తుదిశ్వాస విడిచారు. జయకృష్ణ, పద్మజ దంపతుల కుమారుడే హీరో చైతన్యకృష్ణ.నందమూరి పద్మజ దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు చెల్లెలు. పద్మజ మృతితో నందమూరి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మధ్యాహ్నానికి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఢిల్లీ నుండి హైదరాబాద్‌కు రానున్నారని సమాచారం. నందమూరి కుటుంబసభ్యులు ఒక్కొక్కరుగా హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. ఏపీ మంత్రి లోకేష్ సంతాపంమామయ్య నందమూరి జయకృష్ణ సతీమణి, నందమూరి పద్మజ అత్త కన్ను మూశారన్న వార్త తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు ఏపీ మంత్రి లోకేష్. మాకు అన్నివేళలా అండగా నిలిచే పద్మజ అత్త ఆకస్మిక మృతి మా కుటుంబానికి తీరని లోటు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్ధించారు.పెద్దమ్మ లేని లోటు తీరనిది..పెద్దమ్మ పద్మజ హఠాన్మరణంతో నారా బ్రాహ్మణిగ్ర్భ్భాంతికి గురయ్యారు. పెద్దమ్మ ఆత్మకు శాంతి కలగాలని, కన్నీటి నివాళులు అర్పిస్తున్నాను. పెద్దమ్మ లేని లోటు తీరనిది. ఈ విషాద సమయంలో పెదనాన్న నందమూరి జయకృష్ణ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని దేవుడిని ప్రార్థించారు.

## రోజుకు 12 లక్షల మంది

విజయవాడ, ఆగస్టు 19, (

ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణ పథకం 'స్త్రీశక్తి'కి అద్భుతమైన స్పందన కనిపిస్తోంది. రోజు రోజుకీ మహిళా ప్రయాణికుల సంఖ్య పెరుగుతోంది. సోమవారం ఒక్క రోజులోనే 18 లక్షల మందికి పైగా మహిళలు జీరో ఫేర్ టికెట్‌తో ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. అలాగే పథకం ప్రవేశపెట్టిన నాలుగు రోజుల్లో 47 లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే 'స్త్రీ శక్తి' పథకంపై తాజాగా సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.ఘాట్ రోడ్లలో నడిచే ఆర్టీసీ సర్వీసుల్లోనూ స్త్రీ శక్తి పథకం అమలు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఈమేరకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అంతేకాదు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద ప్రయాణించే మహిళలు గుర్తింపు ధృవీకరణ కోసం ఆధార్ జిరాక్సుతో పాటు మొబైల్ డిజిటల్ లాకర్‌లోని సాఫ్ట్ కాపీని కూడా అనుమతించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. స్త్రీశక్తి పథకం వర్తించే సర్వీసులను మహిళలు సులభంగా గుర్తించేలా బస్సు లోపలా బయటా బోర్డులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు

## మంథనిలో తాళం వేసిన ఇంట్లో మరో చోరి

మంథని మంథని పట్టణంలోని రావు చెరువు కట్ట వీధిలో గల రాంపల్లి ఆనంద్ కు చెందిన తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది.ఆనంద్ దాదాపు గత పది రోజులుగా సొంత పనుల నిమిత్తం వరంగల్ లో నివాసం ఉంటున్నాడు. ఆనంద్ కు తెలిసిన వ్యక్తిని తమ ఇంటి వైపు వెళ్లి చూడమని ఆనంద్ చెప్పడంతో ఆ వ్యక్తి సోమవారం సాయంత్రం ఇంటికి వెళ్లి చూడగా ఇంటి కిటికీలను తొలగించి, తాళాలను పగులగొట్టి దొంగలు ఇంట్లోకి చొరబడినట్లు గ్రహించి ఇంటిలోపల సామాన్లు, బట్టలు అనుమానాస్పదంగా పడి ఉన్న విషయాన్ని వెంటనే ఆనంద్ కు ఫోన్ లో ఈ విషయాన్ని తెలిపాడు. ఏం నష్టం జరిగిందో పోలీస్ విచారణలో తెలియాల్సి ఉంది.ఈ దొంగతనం ఎప్పుడు జరిగిందో కూడా తెలియని పరిస్థితి నెలకొని ఉంది. ఇంటి యజమాని ఆనంద్ మంథని కి వస్తేగానీ ఏం పోయిందో తెలిసే అవకాశం ఉంది.

# ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై సీరియస్

విజయవాడ, ఆగస్టు 19,

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మునుపటి మాదిరిలా లేరు. కఠిన నిర్ణయాలను తీసుకునేందుకు వెనకాడటంలేదు. అది పార్టీ నేతలు కావచ్చు. అధికారులు కావచ్చు. సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా పనిని బట్టి మాత్రమే చంద్రబాబు నాయుడు వారికి ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను వేగంగా అందిపుచ్చుకుని వెళ్లడంతో పాటుగా ముందుగా వెళ్లడమే కాదు సోషల్ మీడియాలో కూడా ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి వెళ్లగలిగేలా చూడగలగాలి. అలా కాకుండా నామ్ కే వాస్తే చేసిన వారిని ఎంపిక చేసి అవసరమైతే వచ్చే ఎన్నికలకు దూరంగా ఉంచడానికి కూడా సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు పట్టుదలలు, పంతాలకు పోవడంతో పాటు కనీసం అవగాహన లేకుండా వ్యవహరించడం పార్టీకి తలనొప్పిగా తయారయింది. ఎమ్మెల్యేలు కలెక్టర్లను, జాయింట్ కలెక్టర్లకు కూడా గౌరవం ఇవ్వకుండా సోషల్ మీడియాకు ఎక్కుతుండటంతో పార్టీ పరువు బజారున పడుతుంది. ఇటువంటి వారిని కంటిన్యూ చేస్తే అసలుకే ఎసరు వస్తుందని చంద్రబాబు నాయుడుకు తెలియంది కాదు. అందుకే ఆయన ఇప్పుడు మౌనంగా ఉన్నప్పటికీ తలెగరేసి, కాలరెగరేసే నేతలను మాత్రం ఖచ్చితంగా వచ్చే ఎన్నికలకు దూరంగా ఉంచే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వారి వల్ల పార్టీకి జరిగే ప్రయోజనం కంటే నష్టం ఎక్కువని భావించినప్పుడు అంతకు మించిన కార్యాచరణ మరొకటి ఉండదు. సీనియర్ నేతలయిన దేవినేని ఉమ వంటి వారికి కూడా టిక్కెట్ ఇవ్వకపోయినా వారు పార్టీ లైన్ ను ధిక్కరించడం లేదు. అలాంటిది కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు మాత్రం పార్టీ లైన్ ను ధిక్కరించడాన్ని మాత్రం చంద్రబాబు సహించలేకపోతున్నారు. మంత్రుల్లో కూడా కొందరు ఇలాగే వ్యవహరిస్తుండటంతో ప్రభుత్వానికే మచ్చ తెచ్చి పెట్టేదిగా ఉంది. రాయలసీమ జిల్లాలు ఇందులో ముందున్నాయి. మిగిలిన ప్రాంతాల్లో ఉన్న ఎమ్మెల్యేలు ఒకింత సీనియర్లకు గౌరవమిస్తూ, పార్టీ నేతలను కలుపుకుపోతున్నా వారు జనంలో కలవలేకపోవడం నష్టాన్ని తెచ్చిపెడుతుండటం ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించి పెట్టుకుంటున్నారు. వరసగా తప్పులను లెక్క వేస్తూ అవసరమైన సమయంలో నొక్కేందుకు చంద్రబాబు సిద్ధమవుతున్నట్లు సమాచారం. మరి ఎమ్మెల్యేలూ ఒళు దగ్గర పెట్టుకోకుంటే.. సీటు చిరిగిపోవడం ఖాయమట.

నివేదికలు

ఓ ముగ్గురు టిడిపి నేతలపై చంద్రబాబు నివేదిక కోరారా? వారిపై చంద్రబాబు సీరియస్ గా ఉన్నారా? చర్యలకు ఉపక్రమించనున్నారా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. రాష్ట్రంలో చాలామంది ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉందని సర్వేల్లో స్పష్టం అవుతుంది. అటు చంద్రబాబు సైతం చాలామందిని హెచ్చరించారు. అయినా వారి పనితీరులో మార్పు రావడం లేదు. ఒకవైపు ప్రభుత్వ పెద్దలు కష్టపడుతున్నారని ప్రజల్లో ఒక సానుకూలత ఉంది. క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలపై మాత్రం అందుకు పరిస్థితి విరుద్ధంగా ఉంది. ఈ తరుణంలో నిన్ననే మూడు ఘటనలు జరిగాయి. చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ మూడు వార్తలు చెవిలో పడ్డాయి. దీంతో తక్షణం నివేదిక ఇవ్వాలని చంద్రబాబు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. సదరు నేతల తప్పు అని తేలితే మాత్రం చర్యలకు ఉపక్రమించే అవకాశం కనిపిస్తోంది.ప్రస్తుతం మంత్రి లోకేష్ ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. చంద్రబాబు సైతం ఢిల్లీ వెళ్ళనున్నారు. ఈ తరుణంలో ముగ్గురు ఎమ్మెల్యేలపై నివేదిక ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న నసీర్( గడిచిన కొద్ది రోజులుగా వార్తల్లోకి ఎక్కారు. ఓ మహిళతో వివాహేతర సంబంధం సాధించి.. ఆ విషయాన్ని బయట పెట్టిందని ఆగ్రహంతో చంపేస్తానంటూ బెదిరించినట్లు వార్తలు వచ్చాయి. బాధిత మహిళ సైతం నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను బెదిరిస్తున్న వీడియోలను సైతం ఆమె సోషల్ మీడియాలో పెట్టారు. దీంతో ఒక్కసారిగా అధికార పార్టీ ఎమ్మెల్యే పై పెద్ద ఎత్తున ప్రచారం నడిచింది.మరోవైపు టీడీపీ సీనియర్ నేత, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పై కూడా ఇదే తరహా ఆరోపణలు వచ్చాయి. తన నియోజకవర్గ పరిధిలోని ఓ కేజీబీవీ ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న మహిళా ఉద్యోగికి ఫోన్ చేసి.. వాట్సాప్ వీడియో కాల్ చేయాలని కోరినట్లు సదరు బాధితురాలు చెబుతోంది. ఆ విషయాన్ని ఆమె ఆదివారం బయటపెట్టింది. తన మాదిరిగానే రవి చేతిలో చాలామంది మహిళలు ఇబ్బందులు పడ్డారని వాపోయింది.మరోవైపు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ వివాదాల్లో చిక్కుకుంటున్నారు. పార్టీ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరితో విభేదాలు ఉన్నాయి. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్ చిత్రానికి సంబంధించి ఆయన చేసిన ఆడియో సంభాషణ ఒకటి బయటకు వచ్చింది. ఇప్పటికే జూనియర్ ఎన్టీఆర్ విషయంలో టిడిపి అగ్ర నాయకత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అనుమానాలు ఉన్నాయి. వాటిని తావిచ్చేలా ఎమ్మెల్యే ప్రసాద్ మాటలు ఉన్నాయి. అందుకే ఈ ముగ్గురు నేతల వ్యవహార శైలి పై నివేదిక కోరినట్లు సమాచారం. మరి చంద్రబాబు ఎలాంటి చర్యలకు ఉపక్రమిస్తారో చూడాలి.

# చించినాడ బ్రిడ్జిపై ఆంక్షలు

రాజమండ్రి, ఆగస్టు 19,

కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాలను కలిపే వశిష్ట నదీపాయపై నిర్మించిన దిండి - చించినాడ బ్రిడ్జిపై ఈనెల 21 తేదీల్లో మొత్తానికి రాకపోకలు నిలిపివేస్తున్నట్లు అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. ఇప్పటి వరకు బైక్‌లు, కార్లు వెళ్లేందుకు అవకాశం ఇచ్చిన అధికారులు బ్రిడ్జీ బేరింగ్‌లు రీప్లేస్‌మెంట్ చేస్తున్న క్రమంలో ఆ రెండు రోజులు ఏ వాహనాలు వెళ్లేందుకు అవకాశం లేదని చెబుతున్నారు. దీంతో ఈ బ్రిడ్జిపై రెండు రోజుల పాటు మొత్తానికి రాకపోకలు బంద్ చేయనున్నారు..

వశిష్ట నదీపాయపై దిండి - చించినాడ ప్రాంతాలను కలుపుతూ 216 జాతీయ రహదారికి అనుసంధానించేలా అప్పటి దివంగత లోక్ సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి చొరవతో నిధులు సమకూరి 1995 లో నిర్మాణం మొదలు పెట్టిన ఈవంతెన నిర్మాణం పూర్తిచేసి 2001లో ప్రారంభించారు. దాదాపు 25 ఏళ్ల కాలం పూర్తయిన ఈ వంతెనకు అత్యవసర మరమ్మత్తులు చేపట్టాల్సిన పరిస్థతుల నేపథ్యంలో మరమ్మత్తుల నిమిత్తం ఈ వంతెనపై రాకపోకలు పూర్తిగా తాత్కాలికంగా నిలుపుదల చేశారు. 216 జాతీయ రహదారిలో కీలక బ్రిడ్జిగా ఉన్న ఈ వంతెన పై వాహనాల రాకపోకలను పూర్తిగా నిషేదించిన క్రమంలో అంబేద్కర్ కోనసీమ నుంచి పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం, పాలకొల్లు, భీమవరం ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోనుండగా వంతెన మరమ్మత్తులు పూర్తయ్యే దాకా ఆర్టీసీ బస్సులు, ప్రయివేటు ట్రావెల్స్ బస్సులు, లారీలు, ఇతర భారీ వాహనాలు అన్నీ రావులపాలెం మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే వంతెన మరమ్మత్తులు జరుగుతున్నా కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలకు ఇలా లైట్ మోటారు వెహికల్స్‌కు రాకపోకలు సాగించేందుకు అవకాశం కల్పించిన నేపథ్యంలో కాస్త ఉపశమనం కలిగినట్లయ్యింది.. అయితే రెండు రోజులుపాటు మొత్తానికి ఏ వాహనాలకు పర్మిషన్ ఇవ్వకపోవడంతో హెవీ వెహికల్స్‌తోపాటు లైట్ మోటారు వెహికల్స్‌లో ఇటువైపుగా ప్రయాణాలు చేసేవారు కాస్త ఇబ్బందులు పడక తప్పని పరిస్థితి తలెత్తనుంది..దిండి- చించినాడ వంతెన సుధీర్ఘకాలంగా సేవలందిస్తోండగా ఈ వంతెనకు అత్యవసర మరమ్మత్తులు నిర్వర్తించాలని ఇటీవలే తనఖీలు చేసిన నిపుణుల బృందం హెచ్చరించింది.. దీంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం వెంటనే మరమ్మత్తులకు ఆదేశించింది.. దీంతో ఈ వంతెన మరమ్మత్తు పనులు శరవేగంగా నిర్వహిస్తున్నారు.. ఇప్పటికే మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్న సాంకేతిక సిబ్బంది వంతెన బేరింగ్ రీప్లేస్‌మెంట్ చేయాల్సి ఉందని తెలిపింది.. దీనికోసం రెండు రోజుల పాటు వంతెనపై పూర్తిగా వాహనాల రాకపోకలు నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌ను మరమ్మత్తు నిర్వహణ సంస్థ కోరింది.. దీంతో బేరింగ్ రీప్లేస్‌మెంట్ మరమ్మత్తు పనుల నిమిత్తం పనుల చించినాడ వంతెన వద్ద ట్రాఫిక్ ఈనెల 21 తేదీ లలో రెండు రోజులపాటు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు పూర్తిగా ట్రాఫిక్కు ను నిలుపుదల చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ రహదారి ఆధారిటీ అధి కారులు మరియు రోడ్డు కాంట్రాక్టర్ బేరింగ్‌ల కొలతలు మరియు స్లీవ్ స్థానాల ధృవీకరణ కోసం స్పాన్‌లను ఎత్తివేయాలని ప్రతిపాదించారని ఆ దిశగా21 తేదీన రెండు రోజుల పాటు పూర్తి ట్రాఫిక్ నిలు పుదల కోసం అభ్యర్థించారన్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్ నిలు పుదల సమయంలో వాహనాల రాకపోకలను సజావుగా మళ్లించడం మరియు నిర్వహించడం కోసం సంబంధిత విభాగాలు, వాహన దారులకు అవసరమైన సూచనలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ యొక్క ట్రాఫిక్కు పూర్తి స్థాయి నిలుపుదల కొరకు సంబంధిత విభాగాలు పూర్తి సమన్వయం వహిం చాలని వాహనదారులు కూడా అధికారులకు పూర్తి గా సహకరించాలని ఈ ప్రకటన ద్వారా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..

వాహనాల దారి మళ్లింపు ఇలా..

హెవీ మోటార్ వెహికల్స్ కోసం కత్తిపూడి నుంచి నర్సాపురం/ భీమవరం వైపు ప్రయాణించే వారు

కత్తిపూడి- జగ్గంపేట రాజమహేంద్రవరం

పాలకొల్లు నర్సాపురం / భీమవరం వెళ్లాల్సి ఉంది..

కాకినాడ నుంచి నర్సాపురం/ భీమవరం వైపు వెళ్లేవారు రావులపాలెం సిద్ధాంతం మీదుగా వెళ్లాలి..

కాకినాడ,రామచంద్రాపురం మండపేట నుండి వెళ్లేవారు రావులపాలెం సిద్ధాంతం మీదుగా పాలకొల్లు నర్సాపురం / భీమవరం చేరుకోవాల్సి ఉంది.

అమలాపురం నుంచి నర్సాపురం / భీమవరం వైపు వెళ్లేవారు అమలా పురం - కొత్తపేట, రావుల పాలెం సిద్ధాంతం మీదుగా పాలకొల్లు నరసాపురం భీమవరం చేరుకోవాల్సి ఉంది..

తాటిపాక/రాజోలు నుంచి నర్సాపురం/ భీమవరం వైపు వెళ్లేవారు తాటిపాక

పి.గన్నవరం ఈతకోట, సిద్ధాంతం మీదుగా పాలకొల్లు నరసాపురం భీమవరం చేరుకోవాలి.

యానాం నుండి బయ లుదేరే వారు ద్రాక్షారామ రావులపాలెం, సిద్ధాంతం మీదుగా పాలకొల్లు, నరసాపురం భీమవరం చేరుకోవాలి.

నరసాపురం నుంచి రాజోలు వైపు వెళ్లేవారు భీమవరం పాలకొల్లు సిద్ధాంతం రావులపాలెం మీదుగా రాజోలు చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.నరసాపురం నుండి రాజోలు బయలుదేరే వారు దిగమర్రు పాలకొల్లు సిద్ధాంతం రావులపాలెం మీదుగా రాజోలు చేరుకోవాల్సి ఉంది.

## మరో సారి తెగిన సింగూరు ఎడమ కాలువ

సంగారెడ్డి

సింగూరు ఎడమ కాలువ మరోసారి తెగింది. పుల్కల్ (మం) మిన్ పూర్ వద్ద ఘటన జరిగింది. రెండ్రోజుల కృతం ఇసోజిపేట గ్రామ శివారులో సింగూరు కాలువ తెగిన విషయం తెలిసిందే. సింగూర్ కెనాల్ వరద నీరంతా మైసమ్మ చెరువులోకి చేరడంతో తూము తెగింది. దాంతో నీరు ప్రవహిస్తూ పంట పొలాలను ముంచెత్తింది. రైతన్నలు ఆందోళనలో పడ్డారు.

## ఇందిరమ్మ ఇండ్ల బిల్లు మంజూరుకు డబ్బులు వసూలు చేస్తున్న పంచాయతీ కార్యదర్శిపై వేటు

సూర్యాపేట

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేసే సమయంలో డబ్బులు డిమాండ్ చేస్తున్న పంచాయతీ కార్యదర్శిపై జిల్లా కలెక్టర్ తేజస్నంద లాల్ పవర్ సస్పెండ్ వెయిట్ వేశారు. పాలకీడు మండలం, జాన్ పహడ్ పంచాయతీ కార్యదర్శి యంజమూరి వెంకయ్య బిల్లుల మంజూరు విషయంలో లబ్ధిదారుల నుంచి డబ్బులు డిమాండ్ చేసిన విషయంపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సీరియస్ గా తీసుకున్నారు. తక్షణమే విషయంపై విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు జిల్లా కలెక్టర్. జాన్ పహడ్ పంచాయతీ కార్యదర్శి యంజమూరి వెంకయ్య ను తక్షణమే జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి అటాచ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జాన్ పహాడ్ గ్రామానికి 157 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా.. ఇండ్ల బిల్లులు చేసేందుకు పంచాయతీ కార్యదర్శి వెంకయ్య ఒక్కో లబ్ధిదారు దగ్గర 20వేల నుంచి 30 వేలు డిమాండ్ చేసినట్లు విచారణలో వెల్లడయింది. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి డబ్బులు డిమాండ్ చేస్తే సహించేది లేదనీ.. ఎంతటి వారినైనా వదిలిపెట్టమని కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ హెచ్చరించారు.

## రైతులకు సకాలంలోనే యూరియా అందిస్తాం

మంథని

మంథని మండలంలో రైతుల అవసరాల కొరకు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో యూరియా దిగుమతులు చేసుకోవడం జరిగిందని, రైతులకు సకాలంలోనే యూరియా అందిస్తామని మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న తెలిపారు.మంగళవారం మంథని మండలం వెంకటాపూర్ సింగిల్ విండో గోదామును చైర్మన్ కుడుదుల వెంకన్న సందర్శించి యూరియా నిలువల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వమని ఆయన అన్నారు. రెండు వేల యూరియా బస్తాలు మంథనికి రావడం జరిగిందని సహకార సంఘం మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలలో నిలువ చేశామన్నారు.వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రైతులకు పట్టా పాస్ బుక్ జిరాక్స్ మరియు ఆధార్ కార్డు చూపించి టోకెన్ పొందిన రైతులకు యూరియా అందజేయడం జరుగుతోందన్నారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు అధికారుల పర్యవేక్షణలో దళారులకు అందకుండా యూరియా దుర్వినియోగం కాకుండా రైతులకు యూరియా అందించడం జరుగుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న తెలిపారు.

## అక్రమ మదార్సాలను తొలగించాలి

రంగారెడ్డిసుల్తాన్ పూర్ లో హిందూ సంఘాలు, బిజెపి నేతలు ఆందోళనకు దిగారు. అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సాలను తొలగించాలని డిమాండ్ చేసారు. ఈ నేపథ్యంలో పోలీసులు పెద్ద ఎత్తున మొహరించారు.

రంగాగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ మరియు స్థానిక హిందూ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హనుమాన్ చాలీసా పాడుతూ ధర్నా నిర్వహించారు. ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది, పోలీసులు భారీగా మోహరించారు.

# క్యాపిటల్‌డ ఇన్వెస్ట్మెంట్స్ సబ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న మంత్రి కోమటి రెడ్డి

హైదరాబాద్

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం నాడు క్యాపిటల్‌డ ఇన్వెస్ట్మెంట్స్ సబ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర సచివాలయం 6వ ఫ్లోర్ లో సమావేశం జరిగింది. డెప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీధర్ బాబు,సీతక్క తదితరులు హాజరయ్యారు. చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు,అన్ని శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు,పలువురు అధికారులు పాల్గొన్నారు.

మంత్రి మాట్లాడుతూ,న్ఫ్రాస్ట్రక్చర్ ఉ క్యాపిటల్ వర్క్స్ సబ్ కమిటీ ఏర్పాటు చేసుకున్నది పనుల పురోగతి కోసం. రాష్ట్ర ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖలు నిత్యం ప్రజలకు కనెక్ట్ అయి ఉండే శాఖలు, రాష్ట్ర రాజధాని నుండి జిల్లా కేంద్రాలు,మండల కేంద్రాలకు మంచి రోడ్ల కనెక్టివిటీ ఉంటే గ్రామీణ ప్రాంతాలకు కూడా ఇండస్ట్రీస్ వెళ్తాయని అన్నారు. దీంతో రూరల్ లోనే ఉద్యోగ, ఉపాధి కల్పన ఏర్పడుతుంది. ఉద్యోగం,ఉపాధి హైదరాబాద్ లోనే కాదు తెలంగాణ గ్రామీణ ప్రాంతంలో ఎక్కడైనా దొరుకుతుందనే భావన సృష్టించాలి. అందుకు ప్రజలకు మొదటి ప్రాధాన్యతగా మంచి రోడ్లు ఉండాలి. మంచి రోడ్లు ఉంటే ప్రజా రవాణా, ప్రభుత్వం పై ప్రజల్లో మంచి అభిప్రాయం ఏర్పడుతుంది. అత్యవసర సమయంలో అంబులెన్స్ వెళ్లాలన్న రోడ్ స్పీడ్ ను పోల్చి చూస్తారు. రోడ్ల కోసం నిధులు ఖర్చు చేసేందుకు ప్రభుత్వం ఎక్కడా వెనుకాడొద్దు అనేది ఫైనాన్స్ మినిస్టర్ భట్టి ,సహచర మంత్రులకు నా సూచన అని అన్నారు. హ్యామ్ విధానంలో చేపట్టాల్సిన రోడ్లను స్పీడప్ చేయాలి..3ఏళ్లలో యాక్సిడెంట్స్ కు ఆస్కారం లేని మంచి రోడ్లు అందుబాటులోకి రానున్నాయి. కాంట్రాక్టర్ల పేమెంట్ విషయంలో వారికున్న అభద్రతా భావాన్ని తొలగించాల్సిన బాధ్యత మనపై ఉంది. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక తప్పిదాలు ప్రస్తుతం మనకు ఇబ్బందిగా మారాయని అన్నారు.

# అమ్మకానికి జగన్ అన్న ఇళ్లు

గుంటూరు, ఆగస్టు 19,

గత ప్రభుత్వం పేద ప్రజలకు పెద్ద ఎత్తున ఇళ్ల స్థలాలను మంజూరు చేసింది. ఆ స్థలాల్లో ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయం అందించింది. పెద్ద పెద్ద కాలనీలను ఏర్పాటు చేసి వాటికి జగనన్న కాలనీలు అని పేరు పెట్టారు. అయితే సాధారణ ఎన్నికల తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో జగనన్న కాలనీల్లో పనులు ఎక్కడవక్కడే నిలిచిపోయాయి. ఈ కాలనీల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలంటే చాలా పెద్ద ఎత్తున నిధులు అవసరం కావడంతో ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేస్తోంది. దీంతో కాలనీల్లో మౌలిక సదుపాయాలలేమితో ఇళ్లలో ఉండేందుకు స్థానికులు ఇష్టపడటం లేదు. ఈ క్రమంలోనే తెనాలి పట్టణ పరిధిలోని నేలపాడు జగనన్న కాలనీలో ఉన్న ఇంటిని ఓ లబ్దిదారుడు ఏకంగా ఓఎల్ఎక్స్‌లో విక్రయానికి పెట్టడం ఆసక్తికరంగా మారింది. అప్పులు చేసి నిర్మించుకున్న ఇంటిలో ఉండలేక ఇంటిని అమ్మేస్తున్నట్లు లబ్దిదారులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే నేలపాడు కాలనీకిలో ఓ ఇంటిని తొమ్మది లక్షల రూపాయలకు బేరం పెట్టారు. అయితే ఏకంగా ఓఎల్ఎక్స్ లో విక్రయానికి పెట్టడంపై తెనాలి పట్టణంలో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. గతంలోనే చాలామంది తమకు వచ్చిన ఇంటి స్థలాలను విక్రయించుకున్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో తక్కువ ధరకు ఇల్లు, ఇంటి స్థలాలు వస్తుండటంతో కొంతమంది కొనుగోలు చేసేందుకు మక్కువ చూపుతున్నారు. ఇల్లు అయితే తొమ్మిది లక్షల రూపాయల నుండి పన్నెండు లక్షల రూపాయల వరకూ విక్రయిస్తుండగా ఇంటి స్థలాన్ని మూడు లక్షల రూపాయల నుండి ఆరు లక్షల రూపాయలకు విక్రయిస్తున్నారు. గత ప్రభుత్వం పట్టణ ప్రాంతంలో సెంటు, గ్రామీణ ప్రాంతాల్లో సెంటున్నర స్థలాన్ని పేదలకు ఇచ్చింది. గుంటూరు జిల్లాలో ఓఎల్ఎక్స్ లో జగనన్న కాలనీ ఇల్లు ప్రత్యక్ష కావడంపై సర్వత్రా చర్చనీయాంశమైంది

# నిద్రపోతున్న ఆరోగ్యశాఖ తెలంగాణలో భారీగా పెరిగిన ఆబార్షన్లు

హైదరాబాద్, ఆగస్టు 19,

కొంతమంది సంతానం కోసం ఆరాటపడుతూ ఉండగా.. మరికొంతమంది సంతానం కావద్దని అబార్షన్లు చేసుకుంటూ ఉన్నారు. ఇలా చేసుకుంటూ ఉండే వారి సంఖ్య గతంలో కంటే ఇప్పుడు బాగా పెరిగిపోయిందని కొన్ని లెక్కలను బట్టి చూస్తే తెలుస్తుంది. భారతదేశంలో ప్రతి సంవత్సరం 11 నుంచి 12 లక్షల వరకు అబార్షన్లు జరుగుతున్నట్లు కొన్ని లెక్కలను బట్టి చూస్తే అర్థమవుతుంది. అయితే ఇటీవల బయటపెట్టిన ఓ నివేదిక ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణలో ఎక్కువగా అబార్షన్లు పెరిగాయని తేలింది. ఆ వివరాలు లోకి వెళ్తే..కొంతమంది గర్భం వద్దనుకునేవారు.. ఇతర సమస్యలు ఉన్నవారు అబార్షన్లు చేయించుకుంటూ ఉంటారు. అయితే ఎక్కువ శాతం గర్భనిరోధం కోసమే అబార్షన్లు అవుతున్నట్లు తేలుతుంది. 2020-21 సంవత్సరంలో తెలంగాణలో 1578 అబార్షన్లు జరగగా.. 2024-25 సంవత్సరంలో 16,059 అబార్షన్లు జరిగాయి. అంటే గత మూడేళ్లలో 917% కేసులు పెరిగాయి. అదే ఆంధ్రప్రదేశ్లో 2024 -25 లో 10,676 కేసులు నమోదయ్యాయి. అబార్షన్లపై తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక అవగాహనలు కల్పిస్తున్నారు. గర్భం రాకుండా ఉండడానికి రక్షణ చర్యలు ఏర్పాటు చేసుకోవాలని చెబుతున్నారు. కొందరు అబార్షన్ల వైపు పోకుండా మాత్రాలను వేసుకోవాలని సూచిస్తున్నారు. కానీ అనుకోకుండా వచ్చిన గర్భం వల్ల కూడా ఈ కేసులు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా రక్షణ చర్యలను ఏర్పాటు చేసుకోవడంలో విఫలమవుతున్నట్లు కనిపిస్తోంది.అయితే దేశవ్యాప్తంగా చూస్తే కేరళలో అత్యధికంగా 25, 884 కేసులు నమోదయ్యాయి. అయితే అబార్షన్లు ఎక్కువగా కావడం వల్ల మహిళల్లో అనేక రకాల సమస్యలు వచ్చే అవకాశముంది. దీనిపై తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కానీ ఎక్కువ శాతం పట్టణాలు, నగరాల్లో ఉండేవారు అబార్షన్లు చేయించుకున్నట్లు తెలుస్తోంది. అనుకోకుండా కలయిక వల్ల లేదా కొన్ని రకాల కారణాల వల్ల ఆకస్మిక గర్భం రావడం.. దీంతో ఏం చేయాలో తెలియక అబార్షన్ కి మొగ్గు చూపడం వంటివి చేస్తున్నారు.గర్భం రాకుండా కొందరు అనేక మాత్రలు తీసుకుంటున్నారు. కానీ ఈ మాత్రల వల్ల తర్వాతి కాలంలో అండం విడుదల అయ్యే అవకాశాలు తక్కువగా ఉన్నాయన్న ప్రచారం ఉంది. ఫలితంగా అబార్షన్లు చేయించుకోవడమే సరైన మార్గమని అనుకుంటున్నారు. అయితే తాత్కాలికంగా ఇది సరైన మార్గమే అనిపించినా.. ఆ తర్వాత కాలంలో ఎన్నో రకాల నష్టాలను చేకూరుస్తాయని కొందరు వైద్య నిపుణులు తెలుపుతున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక స్కాంగ్రెస్ ప్రభుత్వమా? హరీష్ రావు

హైదరాబాద్‌రెండేళ్ల పాలనలో పెండింగ్ బిల్లుల కోసం రెండు సార్లు సచివాలయంలో కాంట్రాక్టర్లు ధర్నా చేసే స్థితి రావడం దేశంలో ఇదే మొదటిసారి కావచ్చు. మొన్న కమిషన్లు ఇవ్వకపోతే బిల్లులు క్లియర్ చేయడం లేదని కాంట్రాక్టర్లు సచివాలయంలోని ఆర్థిక మంత్రి కార్యాలయాన్ని ముట్టడించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. అదే సచివాలయం సెకండ్ ఫ్లోర్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ముందు కాంట్రాక్టర్ల మెరుపు ధర్నా చేశారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడంలో సీనియారిటీ పాటించకుండా, కమిషన్లు దండుకుంటున్నారు అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం ఉంటుంది. ఇది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక స్కాంగ్రెస్ ప్రభుత్వమా? ఒక మిషన్ లేదు,

# ఐటీ విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ

## -నేడు భారత మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )



రాజీవ్ గాంధీ ముందుచూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక, సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారింది. స్థానిక సంస్థల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు, యువతకు 18ఏండ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు కూడా రాజీవ్ గాంధీ హయాంలో తీసుకున్నవే... భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ మరియు ఫిరోజ్ గాంధీ ల పెద్ద కుమారుడు రాజీవ్ గాంధీ, భారతదేశ 7వ ప్రధానమంత్రి (గాంధీ - నెహ్రూ కుటుంబము నుండి మూడవ వాడు). 1984 , అక్టోబరు 31 న తల్లి మరణముతో ప్రధానమంత్రి అయిన రాజీవ్ 1989 , డిసెంబరు 2 న సాధారణ ఎన్నికలలో పరాజయము పొంది, రాజీనామా చేసే వరకు ప్రధానమంత్రిగా పనిచేశాడు. 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రి అయిన అతి పిన్న వయస్కుడు. శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు(ఎల్.టి.టి.ఈ) చేసిన మానవ బాంబు దాడిలో మరణించాడు. 1944వ సంవత్సరంలో ఇందిరాగాంధీ - ఫిరోజ్‌గాంధీ దంపతులకు పెద్ద కుమారునిగా ఆగస్టు 20,1944న రాజీవ్ గాంధీ జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసాన్ని డెహ్రాడూన్‌లో పూర్తి చేసిన రాజీవ్, ఉన్నత విద్యాభ్యాసం ఇంగ్లండ్‌లో పూర్తి చేశారు. తరువాతి కాలంలో తను అత్యంత అభిమానించే 'ఫ్లైయింగ్' రంగంలో శిక్షణ పొందిన రాజీవ్‌గాంధీ, ఇండియన్ ఎయిర్ లైన్స్‌లో పైల్‌ట్‌గా తన ఉద్యోగజీవితాన్ని ప్రారంభించారు. ఇంగ్లండ్‌లో చదువుతున్న సమయంలోనే రాజీవ్ ఇటాలియన్ యువతి అయిన సోనియాను ప్రేమించడం, తరువాతి కాలంలో పెళ్ళి చేసుకోవడం జరిగింది. మొదట్లో ఇందిరాగాంధీ రాజకీయ వారసుడుగా సంజయ్‌గాంధీనే అని అందరూ భావించారు. అదే విధంగా రాజకీయ వ్యవహారాలలోనూ, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలలోనూ, పరిపాలనా వ్యవహారాలలోనూ సంజయ్‌గాంధీ జోక్యం అధికంగా వుండేది. రాజీవ్‌గాంధీ మాత్రం చిన్ననాటి నుండి రాజకీయాల పట్ల పెద్దగా ఆసక్తి కనబరచేవారు కాదు. అందుకే రాజీవ్ తనకిష్టమైన రంగంలో ప్రవేశించి పైలెట్‌గా ఉద్యోగం చేయనారంభించారు. 1980వ సంవత్సరంలో ఒక ప్రమాదంలో సంజయ్‌గాంధీ మరణించారు. దాంతో ఇందిరాగాంధీ రాజీవ్‌గాంధీని తన రాజకీయవారసునిగా చేయాలని భావించి రాజీవ్‌ను పరిపాలనా వ్యవహారాలలో తనకు తోడుగా వుండమని కోరడం జరిగింది. భార్య సోనియాగాంధీ తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ, తల్లి కోరిక మేరకు రాజీవ్‌గాంధీ రాజకీయరంగ ప్రవేశం చేశారు. 1984వ సంవత్సరం అక్టోబర్ నెలలో తన అంగరక్షకుల చేత ఇందిరా గాంధీ హత్య గావించబడడంతో రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. రాజకీయాల పట్ల ఆసక్తి లేకపోవడంతో చాలాకాలంపాటు రాజకీయాలకు దూరంగా వుండటం, అనుభవం లేకపోవడం వంటి కారణాల వల్ల రాజీవ్‌గాంధీ ఎక్కువ కాలం పరిపాలన సాగించలేడని అందరూ భావించారు. కానీ, వారందరి నమ్మకాలను వమ్ము చేసే విధంగా రాజీవ్ పూర్తికాలం పదవిలో కొనసాగడమేకాక, పరిపాలనా పరంగా పలుమార్పులు తీసుకురావడమేకాక, ఆధునిక రీతికి తగ్గట్లుగా పాలించి అందరి అభిమానాన్ని చూరగొన్నారు రాజీవ్. భారతదేశానికి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన అత్యంత పిన్నవయస్కునిగా చరిత్ర సృష్టించారు రాజీవ్‌గాంధీ. ఆధునిక శాస్త్ర, సాంకేతిక రంగాలలో సంభవిస్తున్న మార్పులకనుగుణంగా భారతదేశాన్ని ముందుకు నడిపించిన సమర్థనాయకుడు రాజీవ్‌గాంధీ. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగ ఆవశ్యకతను, భవిష్యత్తులో అది పోషించబోయే పాత్రను ముందుగానే ఊహించిన రాజీవ్ గాంధీలోని దార్శనికుడు, ఆ రంగానికి ప్రాధన్యమిచ్చాడు. కానీ, 'బోఫోర్స్' కంపెనీ నుండి ఆయుధాలు కొనడంలో భారీ అవకతవకలకు పాల్పడ్డారని అవినీతి ఆరోపణలు రాజీవ్‌గాంధీ ఎదుర్కోవడం వంటి కారణాల వల్ల 1989వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఎదుర్కోవలసి వచ్చింది. వి.పి.సింగ్ ప్రధానమంత్రిగా 'జనతాదళ్' ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ పూర్తికాలం కొనసాగలేకపోయింది. దాంతో 1991వ సంవత్సరం లో మళ్ళీ ఎన్నికలు రావడం జరిగింది. ఆ ఎన్నికల్లో రాజీవ్ గాంధీకి అనుకూల సూచనలు కనపడ్డాయి. 1991వ సంవత్సరం మే21వ తేదీన తమిళనాడులో 'శ్రీ పెరంబుదూర్' కు ఎన్నికల ప్రచార నిమిత్తం వచ్చిన రాజీవ్‌గాంధీ సభావేదికవైపుగా వెళుతుండగా ఎల్.టి.టి.ఈ 'ఆత్మాహుతిదళం' కు చెందిన మహిళ ఆయనకు దండ వేయడానికి వచ్చి బెల్టుబాంబు పేల్చడంతో రాజీవ్‌గాంధీ అక్కడికక్కడే మరణించారు. రాజీవ్ శరీరం ముక్కలు ముక్కలు కాగా, ఆయన కాలిబూటును బట్టి ఆయన శరీరాన్ని గుర్తించవలసి వచ్చింది. అంతకు ముందు రాజీవ్ ప్రధానిగావున్న సమయంలో శ్రీలంకలో ఎల్.టి.టి.ఈ తో పోరాటానికి భారతసైన్యాన్ని పంపడానికి వ్యతిరేకంగా ఎల్.టి.టి.ఈ టైగర్లు యీ విధంగా రాజీవ్‌గాంధీని హత్యచేసి పగ తీర్చుకున్నారు. రాజీవ్ మరణాంతరం భారతదేశ విశిష్ట పురస్కారమైన భారతరత్న అవార్డును కేంద్ర ప్రభుత్వం 1991లో ప్రకటించింది. ఈయన వర్ధంతి రోజైన మే 21నాడు జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుంది.

# భారీగా తగ్గనున్న మెడికల్ కేర్ ప్రొడక్ట్స్

ముంబై, ఆగస్టు 19,

భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై జాతీయ పతాకం ఆవిష్కరించిన ప్రధాని నరేంద్రమోదీ.. భారత ప్రజలకు ఒక హామీ ఇచ్చారు. దీపావళికి డబుల్ ధామాకా ఇస్తామని ప్రకటించారు. జీఎస్టీ (వస్తు, సేవల పన్ను) విధానంలో కీలక సంస్కరణలను ఈ దీపావళి నాటికి అమలు చేస్తామని తెలిపారు. ఈ సంస్కరణలు సామాన్య ప్రజలు, చిన్న వ్యాపారులు, మధ్య మరియు చిన్న తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈలకు) ఊరట కలిగించనున్నాయి. ఈ మార్పుల ద్వారా రోజువారీ వినియోగ వస్తువుల ధరలు తగ్గనున్నాయని, ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చే విధంగా జీఎస్టీ వ్యవస్థ సరళీకరణ జరుగుతుందని మోదీ సూచించారు.ప్రధానమంత్రి మోదీ ప్రకటన ప్రకారం, జీఎస్టీ విధానంలో "తదుపరి తరం సంస్కరణలు" (జీఎస్టీ 2.0) ఈ దీపావళి నాటికి అమలులోకి వస్తాయి. ప్రస్తుత జీఎస్టీ నిర్మాణంలో ఐదు పన్ను స్లాబ్‌లు (0%, 5%, 12%, 18%, 28%), విలాసవంతమైన, హానికర వస్తువులపై అదనపు సెస్ ఉన్నాయి. సంస్కరణలతో స్లాబ్‌లు సరళీకరించనున్నారు. దీంతో ప్రస్తుత 12% స్లాబ్‌ను రద్దు చేసి, ఈ స్లాబ్‌లోని వస్తువులను 5% లేదా 18% స్లాబ్‌లకు బదిలీ చేయాలనే ప్రతిపాదన ఉంది. దీనివల్ల జీఎస్టీ నిర్మాణం సరళమవుతుంది. రోజువారీ వినియోగ వస్తువులు, గృహోపకరణాలు, ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులపై జీఎస్టీ రేట్లను తగ్గనున్నాయి. 28% స్లాబ్‌లోని వస్తువులలో 90% వస్తువులు 18% స్లాబ్‌కు, 12% స్లాబ్‌లోని 99% వస్తువులు 5% స్లాబ్‌కు మారే అవకాశం ఉంది. విలాసవంతమైన మరియు హానికర వస్తువులపై విధించే కంపెన్సేషన్ సెస్‌ను 40% ఏకరీతి రేటుగా మార్చాలని ప్రతిపాదన. ఇది ప్రస్తుత సెస్ రేట్లను (1% నుంచి 290% వరకు) సరళీకరిస్తుంది. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ సమస్యలను పరిష్కరించడానికి ఇన్‌వర్టెడ్ డ్యూటీ నిర్మాణాన్ని సరిచేయడం, రిఫండ్ ప్రక్రియలను సరళీకరించడం లక్ష్యంగా ఉంది.ప్రధానమంత్రి మోదీ స్పష్టమైన వస్తువుల జాబితాను పేర్కొనకపోయినప్పటికీ, నిపుణుల అంచనాల ప్రకారం.. కొన్ని రోజువారీ వినియోగ వస్తువుల ధరలు తగ్గే అవకాశం ఉంది. రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండీషనర్లు, ఇతర గృహ వినియోగ ఉత్పత్తులపై 28% నుంచి 18%కి జీఎస్టీ తగ్గవచ్చు. ఫ్రూట్ జ్యూస్‌లు, బటర్, చీజ్, కండెన్స్‌డ్ మిల్క్, డ్రై ఫ్రూట్స్, సాసేజ్‌ల వంటి ఉత్పత్తులు 12% లేదా 28% నుంచి 5% లేదా 18% స్లాబ్‌కు మారవచ్చు. మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్, గాజ్, బ్యాండేజ్‌లు, డయాగ్నస్టిక్ కిట్‌ల వంటి ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గే అవకాశం ఉంది. ఆరోగ్య, జీవన బీమా ప్రీమియంలపై ప్రస్తుత 18% జీఎస్టీని 12% లేదా 5%కి తగ్గించాలని చర్చలు జరుగుతున్నాయి, దీనివల్ల బీమా సేవలు మరింత అందుబాటులోకి వస్తాయి. 10 రూపాయల లోపు ధర ఉన్న ఎఫ్ఎంసీజీ ఉత్పత్తులు (షాంపూ, సబ్బు వంటి చిన్న సాచెట్‌లు) 5% స్లాబ్‌లోకి వచ్చే అవకాశం ఉంది.జీఎస్టీ సంస్కరణలు ఆర్థిక వృద్ధి, సామాన్య ప్రజల జీవన నాణ్యతపై గణనీయమైన ప్రభావం చూపనున్నాయి. ధరల తగ్గింపు వల్ల వినియోగం పెరిగి, ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిస్తుంది. లాఫర్ కర్వ్ సిద్ధాంతం ప్రకారం, తగ్గిన పన్ను రేట్లు ఎక్కువ మందిని జీఎస్టీ వ్యవస్థలోకి తీసుకొస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సరళీకృత పన్ను విధానం, తగ్గిన రేట్లు వ్యాపార వ్యయాలను తగ్గిస్తాయి, దీనివల్ల ఈ రంగం బలోపేతమవుతుంది. అయితే పన్ను రేట్ల తగ్గింపు వల్ల ప్రభుత్వ ఆదాయంలో సుమారు 0.15% జీడీపీ నష్టం (500 బిలియన్ రూపాయలు) జరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, దీర్ఘకాలంలో వినియోగం, పన్ను వసూళ్ల పెరుగుదల ఈ నష్టాన్ని భర్తీ చేస్తుందని భావిస్తున్నారు.ఈ సంస్కరణలు దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. రెండు స్లాబ్‌ల విధానం ద్వారా వ్యాపారాలకు నియమ నిబంధనలు సరళమవుతాయి, పన్ను వివాదాలు తగ్గుతాయి. రోజువారీ వస్తువుల ధరల తగ్గింపు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. సెస్ రద్దు, రేట్ల సరళీకరణ ద్వారా దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుంది.

# రేజింగ్ల రజ్ కలశ యాత్రకు ఘన స్వాగతం

పెద్దపల్లి ప్రతినిధి,

పట్టణంలోని కమాన్ వద్ద రేజింగ్ల రజ్ కలశ యాత్రకు అఖిల భారత యాదవ మహాసభ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేన రాజేందర్, తమ్మడబోయిన ఓదెలు యాదవ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కమాన్ నుండి జండా వరకు యాత్ర కొనసాగించిన అనంతరం కలశానికి వందనం చేశారు. నల్గొండ జిల్లాకు చెందిన సైనికుడు జక్కుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో తలపెట్టిన యాత్రను ఉద్దేశించి పెద్దపల్లి మండలం మాజీ సైనికుడు మేకల విజయ్ కుమార్ యాత్ర విశేషాలను వివరించారు. 1962లో భారతదేశం, చైనాతో యుద్ధం చేస్తున్న సమయంలో చైనా సైనికులతో వీరోచితంగా పోరాటం చేసి సుమారు 3000 పైచిలుకు చైనా సైనికులను చంపి 114 మంది యాదవ సైనికులు వారి రక్తాన్ని చిందించి వీరమరణం పొందారని తెలిపారు. అట్టి రక్తంతో కలిసిన మట్టిని కలశంలో వేసుకొని దేశవ్యాప్తంగా పర్యటన చేస్తూ అహిర్ రెజిమెంట్ ను పునరుద్ధరణ చేయాలని గొప్ప సంకల్పంతో ఈ యాత్ర సాగుతున్నదని, ఈ యాత్ర భారతదేశ దేశభక్తికి సంబంధించిన అంశం అని, యాదవుల శౌర్యానికి ఒక ప్రతీకని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ చిలారపు పర్వతాలు యాదవ్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు పోసాని శ్రీనివాస్ యాదవ్, రాజం మహంత కృష్ణ, అట్ల సాగర్ యాదవ్, మల్లెతుల నాగరాజు యాదవ్, బత్తిని లక్ష్మణ్ యాదవ్, ధారవేణి పోచం యాదవ్, ఆసరి రాయమల్లు యాదవ్, లింగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగురాలకి ఎలక్ట్రికల్ బ్యాటరీ వీల్ చైర్ అందజేత

పెద్దపల్లి

కాల్వ శ్రీరాంపూర్ మండలానికి చెందిన తిరుపతమ్మ అనే దివ్యంగురాలకి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బ్యాటరీ వీల్ చైర్ పంపిణీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో కాళ్లు, చేతులు, నడుము పనిచేయడం లేదని, తనకు ఎలక్ట్రిక్ బ్యాటరీ వాహనం కావాలని కోరగా, స్పందించిన జిల్లా కలెక్టర్ సంక్షేమ అధికారి వేణుగోపాల్ కి ఆదేశాలు జారీ చేసి లక్ష 20 వేల రూపాయల విలువ కలిగిన ఎలక్ట్రికల్ బ్యాటరీ వీల్ చైర్ ను తెప్పించి దివ్యాంగురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎఫ్.ఆర్.ఓ స్వర్ణలత, సంబంధిత అధికారులు, తదితరుల పాల్గొన్నారు.

# వరదలో చిక్కుకున్న నలుగురిని ప్రాణాలతో కాపాడిని ఎన్డీఆర్ఎఫ్

ములుగు ఎస్ఎస్ తాడ్వాయి మండలం కలువుపల్లి గ్రామంలో సోమవారం పశువులను మేపుటకు వెళ్ళిన రామయ్య, చేపలు పట్టడానికి వెళ్ళిన పి. సాయికిరణ్, రాజబాబు, పి. రాములు సాయంత్రం అయినా ఇంటికి రాలేదు. వాగు ప్రవాహం పెరుగుతూ పోతుండగా గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మార్వో సురేష్, కలెక్టర్ గారి ఆదేశాల మేరకు రాత్రి 11 గంటలకు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలకు సమాచారం ఇచ్చారు. ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్ నేతృత్వం లో ఎన్డీఆర్ బృందం ఘటన స్థలానికి చేరుకున్నాయి. వాగు ప్రవాహం ఎక్కువ ఉండటంతో తాడు సాయంతో వాగు దాటి మొదట పశువుల కాపరి రామయ్యను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. అంతటితో ఆగకుండా వాగు నుండి కిలో మీటర్ ముందుకు పోయి సాయికిరణ్, రాజాబాబు, రాములను గుర్తించి వారిని సురక్షితంగా వాగు దాటించారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఆర్ ఎఫ్ నుండి ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్ ,ఏఎస్ఐ సుధీర్, సురేందర్, హెడ్ కానిస్టేబుల్ జగదీష్, చంద్ర, రమేష్, కానిస్టేబుల్ ఆనంద్ ,రమణమూర్తి, విశాల్ మరియు వారి బృందం పాల్గొనడం జరిగింది. అలానే తాడ్వాయి మండలం నుండి ఎమ్మార్వో సురేష్, ,ఎంపీడీవో, ఎస్సై ,రెవెన్యూ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

# వినాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

## విగ్రహాల ఏర్పాటు కు ఆన్లైన్ ద్వారా సమాచారం అందించాలి నిబంధనలకు లోబడి నడుచుకోవాలి.

## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

,గోదావరిఖని :

ఈ నెల 27న బుధవారం నాడు వినాయక చవితి పండుగ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల్ జోన్ పరిధిలో మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు జరుపుకోవాలనుకునేవారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి అనుమతి పొందాలని, ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం ఆన్లైన్ ద్వారా అందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు, అదేవిధంగా మండప నిర్వహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని పట్టణాలలో మరియు గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా కమిషనరేట్ పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని వెంటనే డయల్ 100 కు సంప్రదించాలని తెలియజేశారు.

## ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ను జిల్లాలో మరింత సమర్ధ వంతంగా అమలు కు చర్యలు చేపట్టండి: జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి




వై ఎస్ ఆర్ కడప,ఆగస్టు19(భారత శక్తి ): దేశంలోని వెనుకబడిన జిల్లాలను అభివృద్ధి చేయడం ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ముఖ్య ఉద్దేశ్యం అని,జిల్లా లో ఈ కార్యక్రమం ను సమర్థ వంతం గా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. జిల్లా సచివాలయం లోని బోర్డు రూము సమావేశపు మందిరం నందు జిల్లా లో ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ అమలు తీరు ను సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ భారత ప్రభుత్వం 2018 జనవరి లో ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ నుప్రారంభించిందనీ,వెనుక బడిన జిల్లాల్లో సామాజిక,ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు ఆరోగ్య %ఉ% పోషణ, విద్య,వ్యవసాయం %ఉ% నీటి వనరులు, ఆర్థికాభివృద్ధి %ఉ% నైపుణ్యాల అభివృద్ధి, మరియు ప్రాథమిక మౌలిక సదుపాయాలు వంటి రంగాలలో వెనుకబడి ఉన్న జిల్లాలను ఎంపిక చేశారన న్నారు. నీతి ఆయోగ్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తుందని మరియు ప్రజల ఆరోగ్య సంరక్షణ,విద్య, వ్యవసాయం, ఆర్థికాభివృద్ధి మరియు మౌలిక సదుపాయాలు వంటి ముఖ్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందనన్నారు.ఈ కార్యక్రమము లో ప్రజలు సామాజిక-ఆర్థిక స్థితి మెరుగు పడుతుందనీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాలలో మొత్తం గా దేశ వ్యాప్తంగా వై ఎస్ ఆర్ కడప జిల్లా ర్యాంకు 63 గా, 73.6 స్కోర్ కలదని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో ఆస్పిరేషనల్ జిల్లాలు అయిన వై ఎస్ ఆర్ కడప,పార్వతి పురం,అల్లూరి సీతారామరాజు జిల్లా లలో మన జిల్లా 73.6 స్కోర్ తో మొదటి స్థానంలో ఉన్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ లో 89.6 స్కోర్ తో 35 వ ర్యాంక్, విద్య లో 71 స్కోర్ తో 100 వ ర్యాంక్, వ్యవసాయం లో 62.9 స్కోర్ తో 24 వ ర్యాంక్,ఆర్థికాభివృద్ధి లో 46.7 స్కోర్ తో 71 వ ర్యాంక్,మౌలిక సదుపాయాలు లలో 81.7 స్కోర్ తో 34 వ ర్యాంక్ లో ఉన్నామని తెలిపారు.

నీతి ఆయోగ్ వారు ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ లో కనబరిచిన ఇండికేటర్స్ ఆధారంగా ఆయా శాఖల అధికారులు ఈ అంశం పై అవగాహన పెంచుకొని సరియైన వివరాలను అందివ్వాలని ఆదేశించారు.ప్రజల ఆరోగ్య సంరక్షణ లో వైద్య ఆరోగ్య శాఖ విస్తృత స్థాయిలో సేవలు అందించాలని,టిబి పేషంట్స్ లను నమోదు,వారికి సకాలం లో మందుల పంపిణీ పై టిబి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్, డి ఆర్ డి ఏ లు కలిసి సమిష్టి గా పనిచేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు ఆ దిశ గా అధికారులు పనిచేయాలన్నారు.ఈ సమావేశం లో డి ఆర్ డి ఏ పిడి డా.రాజ్యలక్ష్మి,జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు చంద్రా నాయక్, రవి చంద్ర,డీపీఓ రాజ్య లక్ష్మి, సీ పి ఓ హజారతయ్య,డ్వామా పిడి ఆది శేషారెడ్డి,డి ఎం %ఉ% హెచ్ ఓ డా.నాగరాజు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గేదలు మృతి





వెంకటాపూర్/ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19 (భారత శక్తి) : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని సింగర కుంటపల్లి గ్రామానికి చెందిన పుప్పాల రవీందర్ తన రెండు పాడి గేదెలు మంగళవారం విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందాయి. దాదాపు రెండు లక్షలు రూపాయల విలువచేసే పాడి గేదలు మృతి చెందడంతో రైతు ఆందోళనకు గురయ్యాడు. గేదెలు ఇచ్చే పాలతో నే జీవనోపాధి కొనసాగుతుందని, పాడి రైతు ఆవేదనను వ్యక్తం చేశాడు. తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రవీందర్ కోరాడు.

# భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలు గొప్పవి

### ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, జిల్లా కన్వీనర్ బండారు రఘు

### ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా బాలగోకులం

### -శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో 8 వందల మంది విద్యార్థుల ప్రదర్శన





ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19 (భారత శక్తి) : భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారుల్లో సృజనాత్మకత ఎంతో అభివృద్ధి చెందుతుందని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, సామాజిక సమరసతా జిల్లా కన్వీనర్ ?బండారు రఘు, ములుగు సీఐ డి.సురేష్? అన్నారు. భిన్నత్వంలో ఏకత్వంలా ప్రజలు కలిసిమెలిసి జీవించడం కేవలం భారతదేశంలోనే కనిపిస్తోందని, మన సంస్కృతిని భవిష్యత్? తరాలకు అందించడం సంతోషకరమని పేర్కొన్నారు. ధర్మజాగరణ ఉత్సవ సమితి అధ్యక్షుడు గంద్రకోట కుమార్? ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ములుగులోని డీఎల్?ఆర్? గార్డెన్స్? లో బాలగోకులం నిర్వహించారు. ములుగులోని బిట్స్?, సెయింట్ ఆంథోనీస్?, సన్? రైజర్స్?, శ్రీ అరవింద, లిటిల్? ఫ్లవర్?, సాధన, బ్రాహ్మణి హై స్కూల్, బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్, వెంకటాపూర్? లోని జోహార్? హైస్కూల్ లకు చెందిన సుమారు 800లమంది చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణల నడుమ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన బండారు రఘు మాట్లాడుతూ అదేవిధంగా ముఖ్య వక్త గా విచ్చేసిన సామాజిక సమరసత జిల్లా కన్వీనర్ శ్రీ బండారు రఘు గారు మాట్లాడుతూ భారతీయ విలువలు, సంస్కృతిని భవిష్యత్? తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. శ్రీకృష్ణుడి తత్వం తెలుసుకుంటే ప్రపంచంలో ఉన్నత స్థాయిల్లో వెలుగొందుతారన్నారు. మంచి, చెడుల మధ్య భేదాన్ని పిల్లలకు ఎప్పుడూ తెలుపుతూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. సాంస్కృతిక ప్రదర్శనలతో క్రమశిక్షణ అలవడుతుందని, 25ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ములుగు సిఐ సురేష్? మాట్లాడుతూ గోకులాష్టమిని ఉత్తర భారతంలో ఎక్కువగా చూస్తామని, ప్రస్తుతం ములుగులో చిన్నారులు బుడిబుడి అడుగులు వేస్తూ శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో కనిపించడం సంతోషంగా ఉందన్నారు. చదువుతోపాటు వివిధ అంశాల్లో చిన్నారులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యాలను, కార్యక్రమ నిర్వాహకులను సీఐ అభినందించారు. విద్యార్థుల్లో మంచిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయని స్పష్టం చేశారు. చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలల యజమానులను సీఐ శాలువాతో సన్మానించి వ్యాస మహర్షి పటం, భగవద్గీత పుస్తకాలను మెమోంటోగా అందించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు కనుకల చంద్రారెడ్డి, గౌతమ్ కళాశాల డైరెక్టర్స్ అంబీర శ్రీకాంత్ , ధనుంజయ్ మరియు స్కూల్? ప్రిన్సిపల్స్ ఎండీ.జాయిద్?, కొలగాని రజినీకాంత్?, కందాల రమేష్?, పెట్టెం రాజు, కర్రా రాజేందర్? రెడ్డి, అక్కల సతీష్?, ముద్దం సంతోష్, గిరిగాని కవిత, సముద్రాల మధుసూదనాచార్యులు, సురేందర్? రెడ్డి, ధర్మజాగరణ సమితి సభ్యులు రామగిరి శ్రీనివాస్?, , కొత్తపల్లి బాబురావు, దేవనూరి జయప్రకాష్, ఇమ్మడి ఓదెలు, తోట తిరుపతి, సల్పాల శ్రీహరి, కుసుమ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలపై అప్రమత్తం

### కడెం ప్రాజెక్టు ను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 19: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కడెం ప్రాజెక్టును ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం సందర్శించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరదనీటి ఇన్ఫ్లో, అవుట్‌ఫ్లోపై ఇంజనీరింగ్ అధికారుల నుంచి వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రాజెక్టు వద్ద ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా ఇప్పటికే 9 కోట్ల రూపాయల నిధులతో మరమ్మతు పనులు పూర్తిచేశామని వెల్లడించారు. వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు, గ్రామాల్లో రహదారులు దెబ్బతిన్నాయని, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారీ వరదల కారణంగా పంట పొలాలు, నివాస గృహాలు, రహదారులు నష్టపోయాయని మంత్రి పేర్కొన్నారు. వర్షాలు తగ్గిన అనంతరం సంబంధిత శాఖలు సర్వే చేసి, నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక పంపుతాయని, అనంతరం బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.వరద నీటిలో కొట్టుకుపోయిన ఒక మత్స్యకారుని కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మంత్రి అన్నారు. కడెం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధిపై దృష్టి పెట్టి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలు చేపడతామని వెల్లడించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు సమాచారం అందించాలని, అవసరమైన సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వాగులు, నదులు, ప్రాజెక్టు లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఎమ్మెల్సి దండేవిట్టల్,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో నేడు విద్యాసంస్థలకు సెలవు:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 19 (భారత శక్తి )జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నేడు నిర్మల్ జిల్లాలోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. విద్యార్థుల రవాణా, ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత వారం రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా రహదారులు జలమయం కావడం, చెరువులు, ప్రాజెక్టులు నిండిపోవడం, లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని కలెక్టర్ వెల్లడించారు.

ఈ పరిస్థితుల్లో విద్యార్థులు ప్రయాణించడం కష్టసాధ్యమని పేర్కొన్నారు.నేడు జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు ఒకరోజు సెలవు అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు వెల్లవద్దని కలెక్టర్ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో



కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 9100577132లో సంప్రదించవచ్చని తెలిపారు.

## ముధోల్ కు 45.15 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరు: ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 19: ముధోల్ తాలూకా లో 45.15 కోట్ల రూపాయల నిధులతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నామని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. గతం లో ఇక్కడ ఐటిఐ కళశాల ( టెక్నాలజీ సెంటర్ )మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి ని కోరడం తో పాటు అసెంబ్లీ లో ప్రస్తావించడం తో ముధోల్ లో ఎ. టి. సి. సెంటర్ ఏర్పాటు కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం సంతోషకరమన్నారు. ఈ కేంద్రం ద్వారా విద్యార్థులకు ఎంతో ప్రయోజన కరంగా ఉంటుందన్నారు. కార్మిక, ఉపాధి కల్పన ఆధ్వర్యంలో టాటా టెక్నాలజీ భాగస్వామ్యంతో కేంద్రం కొనసాగుతుందన్నారు. విద్యార్థులకు,నిరుద్యోగ యువత శిక్షణ ఇచ్చి ఉద్యోగాల్లో అవకాశం కల్పిస్తారన్నారు. ఎ. టి. సి. ఏర్పాటు కావడం శుభసూచక మన్నారు. 45 కోట్ల నిధులతో భవన నిర్మాణాలు, యంత్రాలు, కంప్యూటర్ లు, ఇతరత్ర సౌకర్యాలు కల్పిస్తారన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి టాటా కంపెనికి ఎమ్మెల్యే ధన్యవాదములు తెలిపారు.

## పోలీస్ కమిషనర్ మర్యాద పూర్వకంగా కలసిన క్రైమ్స్ డీసీపీ




ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఆగష్టు19:వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ విభాగం నూతన డిసిపి గా పదవి బాధ్యతలు చేపట్టిన గుణశేఖర్ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. కమిషనరేట్ పరిధిలో చోరీలను నియంత్రించడంతో పాటు పెండింగ్ కేసుల్లో పట్టుకొనేందుకు చేపట్టాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ నూతన డీసీపీకి పలు సూచనలు చేశారు.

## ఆర్థిక వనరులను దెబ్బతీస్తున్న మార్వాడి హఠావో



ఎల్బీనగర్, ఆగస్టు 19 (భారత శక్తి):మార్వాడీ వ్యాపారి హఠావో - తెలంగాణ వ్యాపారీ బచావో పేరుతో వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో మంగళవారం ఎల్బీనగర్ లో నిరసన ర్యాలీ నిర్వహించారు. గుజరాత్, రాజస్థాన్ మార్వాడీలు గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ, 3 కిలోమీటర్లు పాదయాత్రతో నిరసన తెలిపారు. ఈ ర్యాలీలో వివిధ వ్యాపార సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైశ్య వికాస వేదిక చైర్మన్ కాచం సత్యనారాయణ మాట్లాడుతూ, గతంలో తెలంగాణను ఆంధ్రా పాలకులు దోస్తే ఇప్పుడు గుజరాత్,రాజస్థానీ మార్వాడీలు దోచుకుంటున్నారని అన్నారు. తెలంగాణ వ్యాపారులను దెబ్బతీస్తూ, గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించి అరాచకం సృష్టిస్తున్నారని అన్నారు.ఇలాంటి ఆరాచకాలను ఇక సహించేది లేదని వారిని తెలంగాణ నుండి ఉరికించి కొడతామని హెచ్చరించారు. గతంలో ఆంధ్రా పెత్తందారులను తరిమికొట్టిన చరిత్ర తెలంగాణ వాదులకు ఉందని అది మార్వాడీలు గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు.



# రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడి గా మోత్కూరి రాము

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఆగష్టు19: హన్మకొండ లోని ఫంక్షన్ హాల్ లోమంగళవారం రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షుడిగా వరంగల్ కి చెందిన మోత్కూరి రాము ఏకగ్రీవంగా నియామకం జరిగి ప్రమాణ స్వీకారం చేసినారు. చేర్మేన్ గా జగన్మోహన్ శర్మ, ప్రధానకార్యదర్శి గా వైద్య ప్రభాకర్ శర్మ,కోషాధికారి గా సముద్రాల విజయసారథి, మహిళా అధ్యక్షురాలిగా గాయత్రి కులకర్ణి, ప్రధాన కార్యధర్శి గా జయ తులసి ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేసినారు.ఇట్టి కార్యక్రమం కి విశిష్ఠ అతిదులుగా మరుమాముల వెంకటరమణ శర్మ, పాలకుర్తి గౌతం శర్మ ప్రత్యేక అతిధులు గా రాష్ట్ర అర్చక సంఘం జేయేసి చేర్మేన్ గంగు ఉపేందర్ శర్మ రాష్ట్రం లోని వివిధ జిల్లాల బ్రాహ్మణ సంఘ నేతలు పాల్గోన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వరంగల్ జిల్లా అధ్యక్షులు ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ వ్యవహరించారు.బ్రాహ్మణుల శ్రేయస్సు గురించి సెవ చేస్తానని బ్రాహ్మణ హక్కుల గురించి అవసరమైన సమయంలో పోరాటం చేస్తానని రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రాము తెలియజేసారు.

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసిన కాలనీ అసోసియేషన్ సభ్యులు



ఎల్బీనగర్, ఆగష్టు 19 (భారత శక్తి):ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని చైతన్యపురి డివిజన్ లోని న్యూ ఇందిరానగర్ కాలనీ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్బంగా కొత్త అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అందుకు గాను ఎమ్మెల్యే ఇందిరా నగర్ కాలనీ అభివృద్ధికి అన్నివిధాలా తోడు ఉంటానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,విజయ్, నాగరాజు, కాలనీ అధ్యక్షులు ఉపేందర్, వైస్ ప్రెసిడెంట్ రాజు, జనరల్ సెక్రటరీ రాజేందర్, ట్రెజరర్ అరుణ్, ఐలయ్య, నరసింహ, శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలు శుభ్రంగా ఉండాలి: ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 19:షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 2025-26 వ సంవత్సరం గాను నూతన విద్యార్థుల ప్రవేశం నిమిత్తం వసతి గృహ సలహా సంఘం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నందు సమావేశం నిర్వహించారు.ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వసతి గృహాల నిర్వహణ, పరిశుభ్రత గురించి చర్చించారు.ఈ కార్యక్రమం లో సహాయ సాంఘిక సంక్షేమ అధికారి బి శంకర్ ,వసతి గృహ సంక్షేమ అధికారులు పాలొన్నారు.

## విత్తన గణపతినీ పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం



వేములవాడ, ఆగష్టు 19 (భారత శక్తి) : గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మంగళవారం వేములవాడ బిఆర్ఎస్ పార్టీనియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు నివాసంలో విత్తన గణపతి అందజేశారు. వినాయక చవితి సందర్బంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన లో భాగంగా విత్తన గణపతినీ వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్ , నరాల శేఖర్, సిరిగిరి చందు, నాయకులు,హరిత సేన వేములవాడ సభ్యులు కమల్ గౌడ్, కిరణ్, సందీప్,కరుణాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి.

### తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి జూపల్లి ఆదేశాలు.

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 19: కురుస్తున్న నిరంతర భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని, పరివాహక ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. ఎగువ ప్రాంతాల్లో అధిక వర్షపాతం కారణంగా కడెం, స్వర్ణ, గడ్డన్న వాగు ప్రాజెక్టుల నుండి నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుందని, లోతట్టు గ్రామాల ప్రజలను ముందుగానే సమాచారం ఇచ్చి రక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులు, మత్స్యకారులు, పశువుల కాపరులు నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లవద్దని గ్రామాల వారీగా ప్రజలకు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా రహదారులు, వంతెనలు, నివాస గృహాలు దెబ్బతిన్న నేపథ్యంలో సంబంధిత శాఖలు తక్షణమే సర్వే చేసి నివేదికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. దెబ్బతిన్న రహదారులు, వంతెనల మరమ్మత్తులను నాణ్యతతో పునర్నిర్మించేలా అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే వరదల కారణంగా నీట మునిగిన వరి, మొక్కజొన్న, పత్తి, కూరగాయల పంటలను తక్షణమే సర్వే చేసి నివేదికలను ప్రభుత్వానికి పంపాలని వ్యవసాయ శాఖ అధికారులకు



ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, క్లోరినేషన్ తప్పనిసరిగా చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య శాఖ అధికారులు తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్సలు అందించాలని ఆదేశించారు. ఫీవర్ సర్వే చేపట్టి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు ప్రత్యేక చికిత్సలు అందించాలని సూచించారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టంచేశారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మండలాల వారీగా, శాఖల వారీగా భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని ఫోటో ఎగ్జిబిషన్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దండె విట్టల్, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో మధుర జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చేదే ఫోటోగ్రఫీ: జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

### -సంగారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 19 :మన జీవితంలోని మధుర జ్ఞాపకాలను ఎప్పటికీ భద్రపరిచేది ఫోటోగ్రఫీ మాత్రమేనని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సంగారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వీరు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమ సమావేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడుతూ గతంతో పోల్చితే ఫోటోగ్రఫీలో అనేక మార్పులు వచ్చాయన్నారు. ఫోటోగ్రఫీ కొత్త టెక్నాలజీ, ఫ్యాషన్ ప్రతిబింబం, జీవితకాల జ్ఞాపకాల అద్దం ఫోటోగ్రఫీ అన్నారు.ఒక ఫోటో అనేది కేవలం చిత్రం మాత్రమే కాదు, అది సమాజంలోని అనేక కోణాలనుమనముందుంచుతుందని అన్నారు. ఒకే ఫ్రేమ్‌లో భావాలను వ్యక్తపరచగల శక్తి ఫోటోగ్రఫీ కే ఉంది. సమాజంలో జరుగుతున్న సంఘటనలకు ఫోటో ఒక సజీవ సాక్ష్యం. కొత్త టెక్నాలజీ సహకారంతో ఈ కళ మరింత విస్తరించింది. ప్రతి చిత్రంలో ఒక ఫ్యాషన్, ఒక సృజనాత్మకత ప్రతిఫలిస్తుందని తెలిపారు. అదేవిధంగా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఫోటోగ్రఫీ వర్క్‌షాప్‌లు నిర్వహించి, వారికి ఫోటోగ్రఫీ లో మెలకువలు నేర్పి శాస్త్రీయ దృక్పథం పెంపొందించే ప్రయత్నాలు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా టి.జి.ఐ.ఐ.సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఫోటోగ్రఫీ జర్నలిజం ద్వారా ప్రజల్లో చైతన్యం పెరుగుతోంది. ఒక ఫోటో మనసులను కదిలించే శక్తిని కలిగి ఉంటుంది. విపత్తుల సమయంలో బాధితుల పరిస్థితిని ప్రతిబింబించే చిత్రాలు ప్రజలలో స్పందన కలిగించి సహాయం అందించేందుకు ప్రేరేపిస్తాయి. ఫోటోగ్రఫీ కేవలం కళ మాత్రమే కాదు, అది సమాజానికి అద్దం. ప్రతి జ్ఞాపకాన్ని శాశ్వతం చేసే శక్తి ఫోటోకే ఉంది అని పేర్కొన్నారు. సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాద సమయంలో కార్మికులకు సహాయక చర్యలు అందించడంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారు ప్రత్యక్షంగా ఒక కార్మికురాలిగా పనిచేసి వారికి అండగా నిలిచారని టి.జి.ఐ.ఐ.సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి ఈ సందర్భముగా గుర్తుచేశారు . జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది ఒక విలువైన సామాజిక సాధనం. ఇది సమాజాన్ని కదిలించే శక్తిని కలిగి ఉంది. ప్రతీ సంఘటనను చరిత్రలో నిలబెట్టే మహత్తరమైన పాత్ర పోషిస్తుందని, కొత్త టెక్నాలజీ, ఫ్యాషన్ మిళితంగా ఒక ఫోటో జీవితంలో ఎన్నో జ్ఞాపకాలను తిరిగి గుర్తు చేసే శక్తిని కలిగి ఉందని అన్నారు. అంతకుముందు జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను వీరు సందర్శించి, అక్కడ ప్రదర్శించిన చిత్రాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు )చంద్రశేఖర్ ,టి జి ఓ జిల్లా అధ్యక్షులు వైద్యనాథ్ ,టి యు డబ్లు జె రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైజల్ ,టి యు డబ్లు జె జిల్లా అధ్యక్షులు యాదగిరి, జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులు ఆరీఫ్,జనరల్ సెక్రిటర్ సత్యం , ఫోటోగ్రాఫర్లు సతీష్, పవన్, సంతోష్, మురళి వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు , పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

# విరామం ఎరుగని మంత్రి సీతక్క ఎక్కడ ఉన్నా ములుగు ఆలోచనే

ములుగు ములుగు జిల్లాలో వరద పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి సీతక్క.ములుగు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల ప్రభావం నేపథ్యంలో పరిస్థితిని సమీక్షిస్తూ మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్, ఇంజనీరింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.చెరువులు, కుంటల నీటి మట్టం, వాగులు, వంకల పరిస్థితులపై అధికారులు మంత్రికి నివేదిక సమర్పించారు. ప్రమాదకర పరిస్థితులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వరద ప్రాంతాల్లో మానవ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆమె స్పష్టం చేశారు.చేవెళ్ల ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని, హైదరాబాద్ తిరుగు ప్రయాణం మధ్యలోనే మంత్రివర్యులు ఈ సమీక్ష జరపడం విశేషం. ప్రజల ప్రాణాలు, ఆస్తులు రక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని గుర్తు చేస్తూ, రెవెన్యూ, పోలీసు, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ వంటి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆమె అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు అందించడానికి ప్రత్యేక కంట్రోల్ రూమ్ సిద్ధంగా ఉంచాలని, వరద ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగినంత ఆహారం, తాగునీరు, వైద్య సహాయం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి సీతక్క సూచించారు.ప్రతి వాగుపై పట్టు ప్రజా రక్షణలో మంత్రి సీతక్క ముందంజ.భౌగోళిక పరిస్థితులపై సమగ్ర అవగాహన కలిగిన నాయకులే ప్రజాసేవలో గొప్పగా రాణిస్తారని ఎన్నోసార్లు రుజువైంది. ఇప్పుడు ఆ జాబితాలో మంత్రి సీతక్క కూడా నిలిచారు. తన నియోజకవర్గంలోని ప్రతి చెరువు, వాగు, తోగు, కుంటపై సంపూర్ణ అవగాహనతో, వాటి పేర్లను వేళ్లమీద లెక్కపెట్టినట్టుగా పలుకుతూ, వరద పరిస్థితులపై అధికారులు ఇచ్చిన నివేదికలను సమీక్షించడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.కొండాయి, భూటారం, జంపన్న వాగు, ప్రాజెక్ట్ నగర్ వాగు, గుండ్ల వాగు, కాల్వపల్లి? ఇలా ప్రతి వాగుపై ప్రత్యేక పట్టు ఉన్న సీతక్క, అక్కడి పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. జంపన్న వాగు సహా ములుగు జిల్లాలోని అన్ని వాగుల పరిస్థితిపై నిశితంగా దృష్టి పెట్టి, ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వరద ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ప్రజలను తక్షణం సురక్షిత ప్రదేశాలకు తరలించాల్సిందిగా కలెక్టర్‌తోపాటు సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. వచ్చే రెండు మూడు రోజులపాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.రాత్రివేళల్లో సైతం అధికారులు విధుల్లో ఉండేలా పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రజలు వాగులు, వంకల వద్దకు వెళ్లకుండా పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి వాగు నీటి స్థితిని గంట గంటకూ అంచనా వేసి, అవసరమైతే వెంటనే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టాలని మంత్రి సీతక్క హితవు పలికారు.ప్రజల ప్రాణాలకు మించినది ఏదీ లేదు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారానే ప్రమాదాలను నివారించవచ్చు, అని మంత్రి సీతక్క స్పష్టం చేయడం ద్వారా ప్రజా రక్షణపై తన అపారమైన కట్టుబాటును మరోసారి చాటిచెప్పారు.

====================================

## కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం

**మహా గురుకులంలో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు:- సిపిఐ**

**నాసిరకమైన పనులు చేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి**

**- సిపిఐ మండల కార్యదర్శి పెదుల్లపల్లి ప్రభాకర్**

బ్రహ్మంగారిమఠం బ్రహ్మంగారి మఠం మండలంలోని తోట్లపల్లి మహా గురుకులంలో విద్యార్థుల ఉంటున్న వసతిగృహం చుట్టూ ఉన్న మురికిని తొలగించటంలో అధికారులు మరియు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెద్దల్లపల్లి ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం గురుకుల పాఠశాలను సిపిఐ బృందం పరిశీలించి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ........ విద్యార్థుల వసతి గృహము నిర్మాణంలో నాసిరకమైన సిపివిసి నాసిరకమైన ప్లాస్టిక్ పైపులు అమర్చి అవి పూర్తిస్థాయిలో భూమిలో పూడ్చకుండా బయటే ఆమర్చినారని మరుగుదొడ్డి పైపు ప్రహరీ గోడ అవతలి వైపు వేయకుండా లోపలివైపే చెక్ డాం కీ కనెక్ట్ చేశారని ఆ కనెక్టింగ్ పైపులు భూమిలో పూడ్చకపోవడంతో ఎవరైనా రాయి వేస్తే పగిలేటట్లు ఉన్నాయని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహించారని, అదేవిధంగా విద్యార్థుల స్నానం చేసిన నీరు బయటకు వెళ్లకుండా విద్యార్థుల భోజనశాల పక్కన కాలువకు మళ్లించడంతో అక్కడ దుర్వాసన ఎక్కువగా వస్తుంది. అదేవిధంగా భోజనశాల లో వేస్ట్ వాటర్ వెళ్లేందుకు భోజనశాల చుట్టూ కాలువ తీసి నీరు బయటకు వెళ్లేచోట చిన్న పైపు పెట్టడంతో మురికి నీరు చేరి భయంకరంగా దుర్వాసన వస్తూ విద్యార్థులను రోగాలకు గురిచేస్తుందని వసతి గృహానికి పాఠశాలకు మధ్యలో చెక్ డాం కాలువ తీశారని ఆ కాలువపై బండలు వేసి మూసివేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన విద్యార్థులు కాలువలో పడే ప్రమాదం ఉందని అదేవిధంగా ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయడంలో కరెంటు అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, అదేవిధంగా విద్యార్థుల సౌకర్యార్థం హాస్టల్ వరకు వేసిన రోడ్డుకు ఇరువైపులా మట్టి తోలడంలో కూడా కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. వర్షం వస్తే విద్యార్థుల వసతిగృహ మెట్లపైన నీరు ప్రవహిస్తుండటంతో విద్యార్థులు జారిపడే ప్రమాదముందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల హాస్టల్కు మరియు భోజనశాలకు సరఫర అయ్యే నీటి పైపులైను ఇప్పటికే పలుసార్లు పగిలిందని అయినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. దాదాపు 700 మంది కి పైగా విద్యార్థులు ఉన్న గురుకుల పాఠశాలకు కేవలం నలుగురు మాత్రమే వర్కర్స్ ఉన్నారని, విద్యార్థుల తరగతి గదులు కూడా 14 మాత్రమే ఉన్నాయని అవి కేవలం 560 మందికి మాత్రమే సరిపడతాయని ఆయన తెలిపారు. గురుకుల పాఠశాలకు హాస్టల్కు నాసిరకమైన నాణ్యతలేని పైపులు వాడడంతో వాల్స్ అన్ని ఒకేసారి తిప్పితే ఎక్కడికక్కడ పైపులు పగులుతున్నాయని నాసిరకమైన పనులు చేసిన కాంట్రాక్టర్ పై వారికి సహకరించిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకొని విద్యార్థులు ఎదుర్కొనే ఇబ్బందులకు తక్షణ పరిష్కారం చూపాలని, అదేవిధంగా వర్కర్స్ ను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని, హాస్టల్ వరకు వేసిన రోడ్డు పునర్నిర్మించాలని, రోడ్డుకి ఇరువైపులా మట్టి తోలి విద్యార్థులకు దెబ్బలు తగలకుండా చూడాలని, భోజనశాల చుట్టూ ఉన్న కాలువను ప్రహరీ గోడ అవతలి వైపుకు మళ్ళించి విద్యార్థులు రోగాల బారిన పడకుండా మెరుగైన సౌకర్యాలు అందించాలని ఆయన కోరారు. కేవలం కాంట్రాక్టర్లు బిల్లుల కోసమే త్వరితగతిన పనులు పూర్తి చేశారని ఏ ఒక్క పని లో కూడా నాణ్యత లేదని స్కూల్ బిల్డింగు వసతిగృహము భోజనశాల నిర్మాణం చేసిన కాంట్రాక్టర్లపై వారికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు సోమిరెడ్డి పల్లె నారాయణ చేజర్ల రవి పాల్గొన్నారు.

======================================

## వేములవాడలో రోడ్డు వెడల్పు పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్



వేములవాడ,ఆగస్టు 19 (భారత శక్తి) : వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా కూల్చివేసిన ఇళ్ల మట్టి వ్యర్థాలను తొలగించే ప్రక్రియను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయ నుంచి మూల వాగు వంతెన వరకు ప్రధాన రహదారి 47 కోట్లతో వెడల్పు పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.మట్టి వ్యర్థాలు తొలగింపు పూర్తికాగానే వేములవాడ పట్టణ ప్రజలు రాజన్న భక్తుల ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న రోడ్డు పనులు పూర్తి అవుతాయని ఆయన తెలిపారు.

# స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన విద్యుత్తు అధికారులు.

## పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి



ఎల్బీనగర్, ఆగష్టు 19 (భారత శక్తి):మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ పరిధిలో రాబోయే పండగలు వినాయక చవితి, దేవి నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకొని స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన విద్యుత్తు అధికారులు ఎస్ఈ లక్ష్మీ నారాయణ, ఏడి హనుమంత్, ఏఇ మధుసూధన్ పర్యవేక్షించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యుత్ స్తంభాలపై అనుమతి లేకుండా కుప్పలు తెప్పలుగా ఏర్పాటు చేసిన కేబుల్, ఇంటర్నెట్ వైర్లను తొలగించాలని అధికారులకు సూచించారు. అలాగే గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా విద్యుత్ అనుమతులు తీసుకొని, ఆ సమాచారాన్ని విద్యుత్ అధికారులకు తెలియజేస్తే వారు ఎలాంటి సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు మండప నిర్వహకులకు తెలియజేస్తారన్నారు, కాబట్టి గణేష్ మండపాల కోసం ప్రతి ఒక్కరు పోలీస్ శాఖ వారి అనుమతి ఏ విధంగా తీసుకుంటారో అలాగే విద్యుత్ శాఖ నుండి కూడా అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు.

విద్యుత్ శాఖ వారి అనుమతి తీసుకోవడం వలన మనకు విద్యుత్ వలన ఎలాంటి దుర్ఘటనలు జరగకుండా విద్యుత్ శాఖ వారు చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. మొన్న శ్రీ కృష్ణాష్టమి ఊరేగింపులో జరిగిన దుర్ఘటన అత్యంత విషాదకరం, మృతుల కుటుంబాలకు ప్రాగాడ సానుభూతి తెలియజేశారు, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృత్తం కాకుండా ఉండాలంటే విద్యుత్ అధికారులకు సమాచారాన్ని అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఖిల్లా మైసమ్మ దేవాలయం డైరెక్టర్ పగడాల శ్రీశైలం, పెద్దవూర సైదులు, శ్రీధర్, పేరిక అశోక్, విప్లవ్ రెడ్డి, బొడ్డుపల్లి నగేష్, ప్రశాంత్ యాదవ్, ఆకాష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సతీమణి శోభమ్మ



వేములవాడ, ఆగస్టు 19 (భారత శక్తి) : దక్షిణ కాశిగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని మంగళవారం తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సతీమణి శోభమ్మ, వారి మనువడు హిమాన్షులతో కలిసి శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి అర్చకులు ఘనంగా స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కులను చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు ఆలయ అధికారులు,స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం చల్మెడ నివాసంలో వారికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు రాజన్న చిత్రపటాన్ని అందజేశారు. వారి వెంట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,పట్టణ మాజీ కౌన్సిలర్లు, నిమ్మ శెట్టి విజయ్, నరాల శేఖర్, సిరిగిరి చందు, గోలి మహేష్,పట్టణ,మండల సీనియర్ నాయకులు తోపాటు తదితరులు ఉన్నారు.

# మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సభ్యులు..

- 50 టీమ్ లీడర్ పోస్టులను ఆరోగ్య మిత్రాలకు కేటాయించాలని వినతి..
- సీనియారిటీ ఆధారంగా ప్రమోషన్లు కల్పించాలి..



హైదరాబాద్ :ఆగస్టు 19: భారత శక్తి

మంగళవారం రోజు సెక్రటేరియట్ లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహని కలిసి, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 50 టీం లీడర్ పోస్టులను గత 18 సంవత్సరాలుగా ఆరోగ్య మిత్రాలుగా విధులు నిర్వహిస్తున్న వారికి సీనియార్టీ ఆధారంగా ప్రమోషన్స్ కల్పించిన తర్వాతనే కొత్త రిక్రూట్మెంట్ ను చేపట్టాలని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుమార్, ఉపాధ్యక్షులు సుమన్, హైదరాబాద్ అధ్యక్షులు రాజు, నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగరాజు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రాసాల శ్రీనివాస్, వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ అనిల్ ,జనగాం జిల్లా మిత్ర రవీందర్, ఖమ్మం జిల్లా కిషోర్, హనుమకొండ జిల్లా నుండి రవీందర్, వజ్ర తదితరులు పాల్గొనడం జరిగింది.

# నివాళులు అర్పించిన నారా చంద్రబాబు నాయుడు (ముఖ్యమంత్రి)



జూబ్లీహిల్స్,ఆగష్టు 19 (భారత శక్తి)

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మహానటుడు సీనియర్ ఎన్టీఆర్ పెద్ద కుమారుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ (73) దీర్ఘకాలిక అనారోగ్యంతో మంగళవారం ఉదయం పరమపదించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూబ్లీహిల్స్‌లోని వారి నివాసానికి చేరుకుని, పద్మజ పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులనుపరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అలాగే మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణరెడ్డి కూడా నివాళులర్పించి, కుటుంబానికి ఆప్తబంధువును కోల్పోయిన ఈ కష్టసమయంలో ధైర్యం కలగాలని ఆకాంక్షించారు.



# ఆసియా కప్.. భారత జట్టు ఇదే

ఇంటర్నెట్ డెస్క్: ప్రతిష్ఠాత్మక ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యూఏఈ వేదికగా జరగనుంది. ఈ మ్యాచ్‌లు టీ20 ఫార్మాట్లో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ సెలెక్షన్ కమిటీ మంగళవారం భారత జట్టును ( ప్రకటించింది. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తదితరులు సమావేశమై 15మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించారు. టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను టీ20 జట్టుకు వైస్ కెప్టెన్‌గా నియమించారు.

షెడ్యూల్ ఇదీ...

ఆసియా కప్‌లో టీమ్‌ఇండియా లీగ్ దశ మొదటి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడనుంది. సెప్టెంబర్ 14న భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. లీగ్ ఆఖరి మ్యాచ్‌లో 19న ఒమన్‌తో భారత్ తలపడుతుంది.

# రోహిత్ శర్మ.. 2027 వన్డే వరల్డ్ కప్ వరకు కెప్టెన్‌గా ఉండాలి: అంబటి రాయుడు



: హిట్ మ్యాన్.. రోహిత్ శర్మ భారతజట్టు వన్డే జట్టు కెప్టెన్‌గా 2027 వరల్డ్ కప్ వరకూ కొనసాగాలని టీమ్‌ఇండియా ( ) మాజీ క్రికెటర్ అంబటి రాయుడు అంటున్నాడు. అతడు వన్డే మ్యాచుల్లో టీమ్‌ఇండియాకు చక్కగా దిశానిర్దేశం చేస్తాడని అభిప్రాయపడ్డాడు.

'వచ్చే వరల్డ్ కప్ వరకు టీమ్‌ఇండియాకు రోహిత్ శర్మ సారథ్యం వహించాలి. మన లక్ష్యం వరల్డ్ కప్ సాధించడమే. ఆ సత్తా రోహిత్‌లో ఉంది. రెండేళ్ల తర్వాత ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. కానీ టీమ్‌ఇండియాకు వరల్డ్‌కప్‌ను సాధించి పెట్టే సామర్థ్యం ఎవరిలో ఉందో చూడాలి' అని అంబటి రాయుడు ఓ పాడ్‌కాస్ట్‌లో అన్నాడు. 'ఒక వేళ రోహిత్ శర్మ కెప్టెన్‌గా ఉంటే.. వరల్డ్ కప్‌ను మనం గెలిచే అవకాశం ఎక్కువగా ఉంది. అతడు అప్పటి వరకు తన ఫిట్‌నెస్‌ను కాపాడుకోవాల్సి ఉంటుంది. వన్డేల్లో రోహిత్ స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు. అందుకే అప్పటి వరకూ అతడు కచ్చితంగా ఆడాలి' అని అంబటి రాయుడు విశ్లేషించాడు.

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని (%×జజ జష్ట్రుఎజూఱశీఅం ఎతీశీజూష్త్రఎ%) ఇటీవల టీమ్‌ఇండియా.. రోహిత్ శర్మ సారథ్యంలోనే గెలిచింది. న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్‌లోనూ రోహిత్ (76 పరుగులు) మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన చేశాడు. ఇప్పటి వరకు 273 వన్డేలు ఆడిన అతడు 11168 పరుగులు చేశాడు. ఇందులో 32 సెంచరీలు, 58 హాఫ్ సెంచరీలున్నాయి. 264.. ఈ ఫార్మాట్లో రోహిత్ శర్మకు వ్యక్తిగత అత్యధిక స్కోర్. 67 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన రోహిత్ శర్మ 4301 పరుగులు చేశాడు. ఇందులో 12 సెంచరీలు, 18 హాఫ్ సెంచరీలున్నాయి. 212 వ్యక్తిగత అత్యధిక స్కోర్. 159 టీ20 మ్యాచ్‌లు ఆడిన రోహిత్ 3003 పరుగులు చేశాడు. ఇందులో 5 శతకాలు, 32 అర్ధశతకాలున్నాయి. 121లి వ్యక్తిగత అత్యధిక స్కోర్.

# శుభ్‌మన్ గిల్ చక్కగా ఆడుతున్నాడు.. కానీ : టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్



ఆసియా కప్‌లో పాల్గొనబోయే భారత జట్టును ప్రకటించబోతున్న నేపథ్యంలో గిల్) స్థానం గురించి పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రోహిత్ శర్మ విరాట్ కోహ్లి (%ఎఱతీఱ్ ఖశీష్ట్రశ్రీఱ%).. టెస్ట్ క్రికెట్‌కు తమ రిటైర్మెంట్ ప్రకటించిన అనంతరం, శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించాడు. ఇంగ్లాండ్ టూర్‌లో టీమ్‌ఇండియాను చక్కగా ముందుండి నడిపించాడు. అలాగే బ్యాటింగ్‌లోనూ సత్తా చాటాడు. అంతకుముందు ఐపీఎల్ () 2025లోనూ గుజరాత్ టైటాన్స్ ( తరఫున విజృంభించాడు. ఈ సీజన్‌లో అతడు 650 పరుగులు చేశాడు. అయినప్పటికీ టీ20 జట్టులో స్థానం సంపాదించలేకపోతున్నాడు. అభిమానులేమో గిల్ ఆసియాకప్‌లో ఆడాలని కోరుకుంటున్నారు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ మాత్రం భిన్నంగా స్పందించాడు.

'ఒకవేళ శుభ్‌మన్‌గిల్ టీ20ల్లో టీమ్‌ఇండియా కెప్టెన్ అయిఉంటే.. కచ్చితంగా జట్టులో ఉండేవాడు. అప్పుడు సాయిసుదర్శన్, యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీల ప్రస్తావన ఉండేది కాదు. గిల్.. ఓపెనర్ బ్యాటర్‌గా వచ్చేవాడు. అయితే అతడు టీ20 వరల్డ్‌కప్ ప్లానింగ్‌లో లేడు. ఇప్పుడు అకస్మాత్తుగా అతడి పేరెందుకు వినిపిస్తోంది? గిల్ కొంతకాలంగా అద్భుతంగా ఆడుతున్న మాట వాస్తవమే అయినప్పటికీ అతడికి టీ20 జట్టులో స్థానం లభించకపోవచ్చు' అని శ్రీకాంత్ తన యూట్యూబ్ ఛానల్‌లో అన్నాడు.

ప్రస్తుతం టీ20 జట్టులో స్థానం కోసం ఆటగాళ్ల మధ్య తీవ్రమైన పోటీ ఉంది. ఒక్కో స్థానం కోసం మూడు నుంచి నలుగురు ఆటగాళ్లు పోటీ పడుతున్నారు. దాదాపు 30 మంది క్రికెటర్లు టీ20 జట్టులో స్థానం కోసం ఎదురుచూస్తున్నారు. టాప్ 3 స్థానాల కోసం ఆరుగురు క్రికెటర్లు సెలెక్షన్ కమిటీ దృష్టిలోఉన్నట్లు సమాచారం. అభిషేక్ శర్మ సంజు శాంసన తిలక్ వర్మ ( .. పొట్టి ఫార్మాట్ జట్టులో పాతుకుపోయారు. అందుకే శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ సాయిసుదర్శన్‌కు ( ఇప్పుడప్పుడే స్థానం దక్కే అవకాశాలు లేవని క్రికెట్ పండితులు విశ్లేషిస్తున్నారు.

# ఒత్తిడితో సతమతమవుతున్నారా? అయితే, ఈ 'క్రైయింగ్ రూం'కు రండి!





మన బాధలను ఎవరితోనైనా పంచుకుంటే ఉపశమనం కలుగుతుందని పెద్ద వాళ్లు చెప్తుంటారు. ఎవరైనా ఏడుస్తూ చెప్తుంటే కూడా వాళ్లను ఏడవనివ్వండి.. వాళ్ల బాధను ఏడుపు ద్వారా వెళ్లగక్కుతున్నారు.. అని చెప్తుండటం కూడా మనం వినే ఉంటాం. లోలోపల బాధపడటం, పక్కవాడికి వినిపించనంతగా ఏడ్వడం వల్ల నష్టమే తప్ప లాభం లేదంటున్నారు అధ్యయనకారులు. బిగ్గరగా ఏడవడం ద్వారా ఎన్నో ఆరోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చంటున్నారు శాస్త్రవేత్తలు. వీరి సూచనల మేరకు స్పెయిన్‌లో 'క్రైయింగ్ రూం' సంస్కృతి అందుబాటులోకి వచ్చింది. అక్టోబర్ 10 న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్పానిష్ ప్రధాన మంత్రి పెడ్రో శాంచెజ్ ఈ 'క్రైయింగ్ రూం'ను అందుబాటులోకి తీసుకొచ్చారు.

ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలను అధిగమించడానికి స్పెయిన్‌లో 'క్రైయింగ్ రూవ్‌' ప్రాజెక్ట్ ప్రారంభించారు. మానసికంగా కలవరపాటుకు గురైన వారు ఎవరైనా మాడ్రిడ్‌లోని ఈ గదిలోకి వచ్చి బహిరంగంగా ఏడవవచ్చు. అలాగే గట్టిగా అరవవచ్చు కూడా. దీంతో పాటు ఎలాంటి సంకోచం లేకుండా సహాయం కూడా అడగొచ్చు. ఈ గదిలో మానసిక వైద్యులు ఎప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపుతారు. స్పెయిన్‌లో 'క్రైయింగ్ రూం'లను ప్రారంభించడానికి ఆత్మహత్యలు ఎక్కువగా జరుగడమే ప్రధాన కారణం. 2019 లో స్పెయిన్‌లో 3,671 మంది ఆత్మహత్య చేసుకున్నారు. ప్రతి 10 మంది టీనేజర్లలో ఒకరు మానసిక ఆరోగ్యంతో బాధపడుతున్నట్లు గణాంకాలు చెప్తున్నాయి. ఇక్కడి జనాభాలో 5.8 శాతం మంది ఆందోళనతో బాధపడుతున్నట్లు తేలింది.

సెంట్రల్ మాడ్రిడ్‌లోని ఒక భవనంలో ఈ 'క్రైయింగ్ రూం' లోకి ఎవరైనా రావచ్చు. మానసిక ఆరోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులను దాని నుండి బయటకు తీసుకురావడమే ఈ రూం ప్రధాన ఉద్దేశం. పింక్ కలర్‌లో ఉండే ఈ గదిలోకి వచ్చే వారికి అవసరమైన సహాయం చేసేందుకు సర్వం సిద్ధంగా ఉంటుంది. గదిలో ఒక మూలలో మీరు స్వేచ్ఛగా మాట్లాడగలిగే వ్యక్తుల పేర్లుంటాయి. వారితో మాట్లాడి మీ బాధను వారితో పంచుకోవచ్చు. మానసిక ఆరోగ్యంపై సలహాలు కూడా పొందవచ్చు. దీని కోసం ఫోన్ నంబర్ కూడా అందుబాటులో ఉంటుంది. గోడపై అతికించిన పోస్టర్‌లపై 'మీ గురించి నేను కూడా ఆందోళన చెందుతున్నాను' అని రాసి ఉంటుంది.

# ఆస్తమా ఎందుకు వస్తుంది? దీనికి ఇన్‌హేలర్ థెరపీ ఎంతవరకు పనిచేస్తుంది?



చలిని తలుచుకొంటే పులిని చూసినంత భయం. చినుకులు మొదలు కాగానే వణుకూ ఆరంభం అవుతుంది. తెరలు తెరలుగా దగ్గు, అడుగు తీసి అడుగేసినా ఆయాసమే. ఆస్తమా రోగుల కష్టాలను చూస్తే, ఏ నేస్తానికైనా బాధగానే అనిపిస్తుంది. ఈ రుగ్మతను తొలిదశలోనే గుర్తిస్తే నాణ్యమైన చికిత్స అందించవచ్చు. అయినా దారికి రాకపోతే, ఇన్‌హెలేషన్ థెరపీ ద్వారా నియంత్రణలోకి తీసుకురావచ్చు.

ఆస్తమా శ్వాస సంబంధ వ్యాధి. ఊపిరితిత్తుల్లోని వాయునాళాల్లో వాపు వల్ల ఈ రుగ్మత వస్తుంది. ఫలితంగా రోగి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతాడు. ఆయాసం వస్తుంది. తీవ్రమైన దగ్గు, దమ్ము వేధిస్తాయి. ఆస్తమా రోగులపై వాతావరణ ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ముఖ్యంగా వానకాలం, శీతకాలం సమస్య పెరుగుతుంది. ఈ రెండు రుతువుల్లో సూర్యరశ్మి తక్కువగా ఉండటం వల్ల విటమిన్-డి తగ్గిపోతుంది. దీంతో రోగ నిరోధక శక్తి మరింత పడిపోయి ఆస్తమా తీవ్రరూపం దాల్చుతుంది. గాలిలో తేమ శాతం పెరిగినా, వాతావరణం చల్లగా మారినా నరకమే. ఈ పరిస్థితుల్లో రోగికి ఉపశమనం కలిగించేందుకు పలు మందులు అందుబాటులో ఉన్నా.. 'ఇన్‌హెలేషన్ థెరపీ' అనేది అన్నిటిలోకి సులభమైన, సురక్షితమైన చికిత్సా విధానమని చెబుతారు నిపుణులు.

అలర్జీలకు మూలం?

మనిషి శ్వాస వ్యవస్థకు, ప్రకృతికి మధ్య జరిగే నిరంతర పోరాట ఫలితమే అలర్జీ. ఆ ప్రభావాలే ఆస్తమా లేదా ఉబ్బసం. పర్యావరణంలోని ధూళి కణాలు, పుప్పొడి, ఫంగస్, బ్యాక్టీరియా, వైరస్ తదితరాలకూ, మానవ శరీరంలోని రక్షణ వ్యవస్థకూ నిరంతరం పోరాటం జరుగుతూ ఉంటుంది. ఆ ఫలితమే 'అలర్జిక్ ఇన్‌ఫ్లమేషన్'. ఇవి రెండు రకాలు. మొదటిది ఎక్యూట్ ఇన్‌ఫ్లమేషన్. హఠాత్తుగా వచ్చి, అంతే త్వరగా తగ్గిపోతుంది. రెండోది శ్వాస వ్యవస్థలో ఎలర్జీల వల్ల వస్తుంది. దీన్నే 'క్రానిక్ అలర్జిక్ ఇన్‌ఫ్లమేషన్' అంటారు. ఇది మాత్రం జీవితాంతం వెంటాడుతుంది. కొందరిలో వయసు పెరిగే కొద్దీ క్రమంగా తగ్గిపోతుంది. ఆ తరువాత మళ్లీ శ్వాస వ్యవస్థలోని ఏ భాగంలోనైనా ఏర్పడవచ్చు. ఎక్యూట్ అలర్జిక్ ఇన్‌ఫ్లమేషన్ ముక్కులో మొదలై, ఊడల మర్రిలా శరీరంలోని ఇతర భాగాలతో పాటు ఊపిరితిత్తుల వరకూ వ్యాపించి, శ్వాస వ్యవస్థ మొత్తాన్నీ దెబ్బతీస్తుంది. ఆస్తమాను ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నియంత్రించే అవకాశాలు ఉన్నాయి.

ఎలా వస్తుంది?

ఊపిరితిత్తుల్లో వాపు వల్ల వాయు మార్గాలు కుంచించుకుపోతాయి. దీని వల్ల శ్వాసకు అడ్డంకులు ఏర్పడుతాయి. ఫలితంగా రోగి సరిగ్గా గాలి తీసుకోలేడు. ఆయాసం, దగ్గు ఇబ్బంది పెడతాయి. ఇలా దీర్ఘకాలం పాటు వాయునాళాలు వాపునకు గురయ్యే పరిస్థితినే 'ఆస్తమా' అంటారు.

కారణాలు అనేకం

వంశపారంపర్యం, వాతావరణ కాలుష్యం, దీర్ఘకాలిక జలుబు, సైనస్ ఇన్‌ఫెక్షన్స్, దుమ్ము, ధూళి, బూజు, పెంపుడు జంతువుల వెంట్రుకలు, ఆహార పదార్థాలలోని రసాయనాల వంటి అలర్జన్లు.

వాయు కాలుష్యం, సిగరెట్ పొగ, సెంటు వాసనలు, సిమెంట్, బొగ్గు, కలప నుంచి వెలువడే దుమ్ము, ధూళి.

యాస్పిరిన్ వంటి నొప్పి తగ్గించే ఔషధాలు, బీపీ నియంత్రణకు వాడే కొన్ని మందులు.

అకస్మాత్తుగా వాతావరణంలో వచ్చే మార్పులు, అధిక తేమ, చలి గాలులు.

మానసిక ఒత్తిళ్లు, భావోద్వేగాలు, కోపం, ఆవేశం మొదలైనవి.

అజీర్తి, గ్యాస్ ట్రబుల్.

వ్యాధి లక్షణాలు

ఛాతీ బిగుసుకుపోయినట్లు ఉండటం, శ్వాసలో ఇబ్బంది, ఆయాసం, విపరీతమైన దగ్గు, ఉదయం, రాత్రి వేళల్లో దగ్గు తీవ్రత పెరగడం.

ఎన్ని మందులు తీసుకున్నా దగ్గు నయం కాకపోవడం, గురక, ఊబకాయం, అతి నిద్ర.

చికిత్సా పద్ధతులు

ఆస్తమా నుంచి ఉపశమనానికి మూడు చికిత్సా పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. అందులో ప్రధానమైంది ఇన్‌హెలేషన్ థెరపీ, రెండోది మాత్రల ద్వారా చేసే చికిత్స. మూడోది ఇంజక్షన్ రూపంలో ఇచ్చే వైద్యం. ఇన్‌హెలేషన్ థెరపీ అనేది ప్రపంచ వ్యాప్తంగా ఆమోదం పొందిన అత్యుత్తమ విధానం. ఔషధం నేరుగా వాయు మార్గం గుండా ఊపిరితిత్తుల్లోకి వెళ్లి తక్షణం పనిచేస్తుంది. అదే మాత్రలు, సిరప్‌లు, ఇంజక్షన్లు అయితే, మొదట రక్తంలోకి వెళ్లి చిట్టచివరకు ఊపిరితిత్తులను చేరుకొని పని ప్రారంభిస్తాయి. అందుకు కొంత సమయం పడుతుంది కూడా. అప్పటి వరకు రోగి నరకయాతన పడాల్సిందే. అంతే కాకుండా, ఈ ఔషధాలు రక్తంలో కలవడం వల్ల శరీరంలోని ఇతర భాగాలకు చేరిపోయి, దుష్ప్రభావం చూపుతాయి. ఇన్‌హేలర్లు రెండు రకాలు. ఒకటి %--% రిలీవర్స్, తాత్కాలిక ఉపశమనం కలిగించేవి. రెండు- ప్రివెంటర్స్, దీర్ఘకాలం వ్యాధిని అదుపులో ఉంచేవి. చాలామంది, అవగాహన లోపం వల్ల తాత్కాలికంగా ఊరట కలిగించే ఇన్‌హేలర్ థెరపీ వైపే మొగ్గుచూపుతారు. ఈ థెరపీలో చెడు ప్రభావాలు కూడా ఉండవు. ఇతర ఔషధాలతో పోల్చితే ఇన్‌హేలర్స్ ద్వారా ఇచ్చే ఔషధాలు చాలా తక్కువ డోసేజీని కలిగి ఉంటాయి. కాబట్టి, నిరభ్యంతరంగా ఈ విధానాన్ని ఎంచుకోవచ్చు. రోగులు కూడా సంతృప్తికరంగా ఉన్నారు.

# ఈ సూపర్ ఫుడ్‌తో నిశ్చింతగా సెంచరీ కొట్టేస్తారు!

: ఆరోగ్యం విషయంలో మనం తీసుకునే ఆహారమే కీలక పాత్ర పోషిస్తుందని పరిశోధకులు ఎంతోకాలంగా చెబుతున్నారు. ప్రపంచంలోనే దీర్ఘకాలం జీవించే బ్లూ జోన్స్‌లోని ప్రజల ఆహారపు అలవాట్లను పరిశోధించిన నిపుణులు ఎన్నో అంశాలను నిగ్గుతేల్చారు. మొక్కల నుంచి లభించే ఆహారం ఆరోగ్యానికి అత్యంత మేలు చేస్తుందని అమెరికన్ జర్నల్ ఆఫ్ లైఫ్‌స్టైల్ మెడిసిన్‌లో ప్రచురితమైన అధ్యయనం స్పష్టం చేసింది. ఉదాహరణకు రోజూ ఒక కప్పు బ్లాక్ బీన్స్ తీసుకుంటే 15 గ్రాముల ప్రొటీన్, 15 గ్రాముల ఫైబర్ శరీరానికి లభిస్తుందని ఇందులో కొవ్వు, చక్కెర ఒక శాతం కంటే తక్కువ ఉంటాయని పరిశోధకులు పేర్కొన్నారు.



వందేండ్లు ఆరోగ్యంగా జీవించడానికి బీన్స్, చిక్కుళ్ల వంటి ఆహారం మేలు చేస్తుందని బ్లూజోన్స్‌లోని ప్రజలపై చేపట్టిన పరిశోధనలో వెల్లడైంది. ఈ పరిశోధన ఆధారంగా నిపుణులు రూపొందించిన బ్లూజోన్ డైట్‌లో బీన్స్‌ను ప్రముఖంగా ప్రస్తావించారు. బీన్స్‌లో అధికంగా ఉండే ఫైబర్ రక్తపోటు ముప్పు, జీర్ణాశయ సమస్యలు, డిమెన్షియా, కుంగుబాటు, మధుమేహం వంటి వ్యాధుల ముప్పును నివారిస్తుందని జెరోంటాలాజికల్ సొసైటీ ఆఫ్ అమెరికా పేర్కొంది. బీన్స్‌లో పుష్కలంగా లభించే పాలీఫెనాల్ అనే యాంటీఆక్సిడెంట్ వయోసంబంధ లక్షణాలను జాప్యం చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఇక రెడ్, పింటో, కిడ్నీ, బ్లాక్ వంటి బీన్స్ వెరైటీల్లో వాపును నివారించే పాలీపెనాల్స్ ఉన్నాయని వెల్లడించారు.

# చెమటతో రక్తంలో చక్కెరను కనిపెట్టొచ్చు.. డివైజ్ సిద్ధం చేసిన అమెరికన్ శాస్త్రవేత్తలు

ఇప్పటివరకు బ్లడ్ షుగర్ ఎంత ఉన్నదో తెలుసుకునేందుకు మన శరీరం నుంచి కొంత రక్తం తీయాల్సి వచ్చేది. రక్తం తీయాలంటే సూది గుచ్చడం చాలా మందికి ఇబ్బందికరంగా ఉంటుంది. వృద్ధులకైతే మరీ తలనొప్పిగా ఉంటుంది. ఇప్పుడు అమెరికా పరిశోధకులు తయారుచేసిన డివైజ్‌తో ఎలాంటి రక్తం తీయాల్సిన అవసరమే ఉండదు. కేవలం మన శరీరంపై వచ్చే చెమట ఆధారంగా రక్తంలో చక్కెర స్థాయిలను కనిపెట్టొచ్చు. ఈ పరికరాన్ని చేతిపై ధరించడం ద్వారా రక్తంలో చక్కెరను చెక్ చేసుకోవచ్చునంటున్నారు పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్శిటీ పరిశోధకులు. దీనికి సంబంధించిన సమాచారాన్ని 'బయోసెన్సర్స్, బయోఎలక్ట్రానిక్స్' జర్నల్‌లో ప్రచురించారు.



ఈ డివైజ్‌లో నికెల్ మెటల్‌ను ఉపయోగించారు. ఇది రక్తంలో చక్కెరకు సున్నితంగా ఉంటుంది. ఈ డివైజ్ తయారీలో బంగారం కూడా వినియోగించారు. దీని కారణంగా ఎవరికైనా అలెర్జీ వచ్చే ప్రమాదం చాలా తక్కువ అని చెప్తున్నారు పరిశోధకులు. ఈ డివైజ్ రక్తంతో పోలిస్తే చెమటలోని గ్లూకోజ్ 100 రెట్లు ఎక్కువగా గుర్తించడంలో పనిచేస్తుందని పరిశోధకులు చెప్తున్నారు. ఇప్పటివరకు ఉన్న పరికరాలు నిర్దిష్ట ఎంజైమ్‌లతో ఆల్కలీన్ ద్రవాలను ఉపయోగించడం వలన చర్మం దెబ్బతినే ప్రమాదం ఉంటుందని పరిశోధనలో పేర్కొన్నారు. ఈ డివైజ్‌లో ఎలాంటి ఎంజైమ్‌లు ఉపయోగించలేనందున చర్మానికి ఎలాంటి ఇబ్బంది ఉండదంటున్నారు. ఇప్పుడు డయాబెటిస్ ఉన్న రోగులకు ఈ సాంకేతికతను ఉపయోగించి పరీక్షించేందుకు వైద్యులు, ఆరోగ్య సంరక్షకులతో కలిసి పనిచేయాలనుకుంటున్నట్లు పరిశోధకుడు చెంగ్ తెలిపాడు.

# రోజూ ఇలా చేస్తే గుండె జబ్బులు, మధుమేహం వంటి వ్యాధులు దరిచేరవు!

: ఎలాంటి జబ్బుల బారినపడకుండా దీర్ఘకాలం సంతోషంగా జీవించాలని అందరూ కోరుకుంటారు. ఎలాంటి ఖర్చు లేకుండా గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్ల బారినపడకుండా పదికాలాల పాటు హాయిగా బతికేందుకు నిపుణులు సింపుల్ చిట్కాను సూచిస్తున్నారు. భారత ఆయుర్వేదంలో పాటించే ఆయిల్ పుల్లింగ్ ద్వారా వ్యాధుల ముప్పును తగ్గించడంతో పాటు ఎక్కువకాలం జీవించేందుకు అవకాశం ఉందని లండన్‌కు చెందిన నేషనల్ లైబ్రరీ ఆఫ్ హెల్త్‌లో ప్రచురించిన తాజా అధ్యయనం వెల్లడించింది.



ఆయిల్ పుల్లింగ్‌తో నోటి ఆరోగ్యం మెరుగవడమే కాకుండా దాదాపు 30 వ్యాధులను అది దరిచేరనివ్వదని ఈ అధ్యయనం స్పష్టం చేసింది. కణాల గోడలపై ఉండే మైక్రోఆర్గానిజమ్స్‌ను చంపే యాంటీఆక్సిడెంట్స్‌ను ఆయిల్ పుల్లింగ్ వృద్ధి చేస్తుందని తెలిపింది. నోటి పరిశుభ్రతను కాపాడటం సహా ఆయిల్ పుల్లింగ్‌తో శరీరంలో జీవక్రియలు వేగవంతమవుతాయని పరిశోధకులు స్పష్టం చేశారు.

**ఆయిల్ పుల్లింగ్‌తో నోటి ఆరోగ్యం మెరుగవడమే కాకుండా దాదాపు 30 వ్యాధులను అది దరిచేరనివ్వదని ఈ అధ్యయనం స్పష్టం చేసింది. కణాల గోడలపై ఉండే మైక్రోఆర్గానిజమ్స్‌ను చంపే యాంటీఆక్సిడెంట్స్‌ను ఆయిల్ పుల్లింగ్ వృద్ధి చేస్తుందని తెలిపింది. నోటి పరిశుభ్రతను కాపాడటం సహా ఆయిల్ పుల్లింగ్‌తో శరీరంలో జీవక్రియలు వేగవంతమవుతాయని పరిశోధకులు స్పష్టం చేశారు.**

అలిసిన కణాలు, అవయవాలను ఉత్తేజపరుస్తుందని, మానవుల్లో దీర్ఘాయువు పెంపొందిస్తుందని తెలిపారు. ఆయిల్ పుల్లింగ్‌తో నాలుగు వారాల్లోనే పళ్లలో పేరుకుపోయిన పాచి, ఇతర సూక్ష్మక్రిములు నాశనమవుతాని పేర్కొన్నారు. ఆయిల్ పుల్లింగ్‌తో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని చెబుతున్నారు. రోజూ ఉదయాన్నేపరగడుపున బ్రష్ చేసుకునే ముందు ఒక టేబుల్ స్పూన్ కొబ్బరి నూనె లేదా సన్‌ఫ్లవర్ ఇతర నూనెలతో పదిహేను నిమిషాల పాటు ఆయిల్ పుల్లింగ్ చేయాలని పరిశోధకులు సూచిస్తున్నారు. రోజూ మూడుసార్లు ఇలా చేస్తే మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చని పేర్కొన్నారు.

# అక్రమ మదర్సాపై వెంటనే చర్యలు తీసుకోవాలి

* శ్రీరాములు అందెల
* సుల్తాన్ పూర్ గ్రామ హిందువులకు అండగా శ్రీరాములు అందెల
* ఏసిపి హామీతో ధర్నాను విరమించుకున్న కాషాయ దళం

**బడంగ్ పేట్, ఆగష్టు 19 (భారత శక్తి):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సాను తొలగించాలని సుల్తాన్ పూర్ హిందువులకు అండగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు మంగళవారం ఉదయం



స్థానిక హిందువులతో కలిసి ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ గత సంవత్సర కాలంగా అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా పై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కు కలెక్టర్ కి కమిషనర్ కి వినతిపత్రాలు అందజేసినా ఆ విషయంపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతానికి సంబంధం లేని రోహింగ్యాలు మదర్సాలో నివసిస్తున్నారని స్థానికంగా ఉంటున్నటువంటి అనేకమంది హిందువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధర్నా స్థలానికి ఏసిపి జానకిరామ్ రెడ్డి చేరుకొని అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా పై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కాషాయ శ్రేణులు ధర్నాను విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, వివిధ క్షేత్రాల నాయకులు,, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్లలు దాటిన సేవలు

* ఛత్తీస్ ఘడ్, కర్ణాటక రాష్ట్రానికి చెందిన హృద్రోగుల శస్త్ర చికిత్సకు రక్తదానం చేసిన సురక్ష సేవా సంఘం రక్త దాతలు
* దాతలను అభినందించిన కిక్కర గోపీ శంకర్ యాదవ్.

అబ్దుల్లాపూర్ మెట్,19 ఆగష్టు (భారత శక్తి): పొరుగు రాష్ట్రాలు అయిన ఛత్తీస్ ఘడ్ మరియు కర్ణాటకకు చెందిన ఇద్దరికి గుండె సంబంధిత సమస్యలతో ఇక్కడ హైదరాబాద్ లో కిమ్స్,అపోలో ఆసుపత్రులో శస్త్ర చికిత్స జరుగుతుంది. అత్యవసరంగా వీరికి రక్తం అవసరం ఉన్నది. గత రెండురోజులుగా,ఎన్నో ప్రయత్నాలు చేశారు. కానీ ఎక్కడ కూడా వీరికి దాతలు లభ్యం కాలేదు.చివరికి సామాజిక మాధ్యమాలు ద్వారా సురక్ష గురించి తెలుసుకొని ఫోన్ లో సంప్రదించి రిక్వెస్ట్ చేయడం జరిగింది. మంగళవారం ఉదయం 10 గంటలకు సురక్ష రక్త





దాతలు అయిన ఎండీ హర్షద్, ఎండీ ఇసాక్ ఖాన్ ఇద్దరు ఆసుపత్రులకు చేరుకుని సరైన సమయంలో శస్త్రచికిత్సకు అవసరమైన రక్తం అందించడం జరిగింది.అత్యవసర సమయంలో స్పందించి రక్త దానం చేసి ఇద్దరు ప్రాణాలను కాపాడిన నిజమైన హీరోలు హర్షద్,ఇసాక్ ఖాన్ లకు సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపీ శంకర్ యాదవ్ అభినందించారు.

# రిషి సునాక్‌కు హత్యా బెదిరింపులు.. యువకుడికి జైలుశిక్ష

**బ్రిటన్, ఆగష్టు 19 (భారత శక్తి) :** బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సునాక్‌పై జాత్యాహంకార బెదిరింపులకు పాల్పడిన ఓ 21 ఏళ్ల యువకుడికి స్థానిక కోర్టు జైలుశిక్ష విధించింది. ఈ రోజుల్లో ఇలాంటి వివక్షతకు ఎక్కడా చోటు లేదని స్పష్టం చేసింది. క్రౌన్ ప్రాసిక్యూషన్ సర్వీస్ తెలిపిన వివరాల ప్రకారం.. బర్కన్‌హెడ్‌కు చెందిన లియామ్ షా గతేడాది జూన్‌లో రిషి సునాక్‌కు జాత్యాహంకార హత్యా బెదిరింపులతో కూడిన రెండు ఈమెయిళ్లు పంపాడు. ఆ సమయంలో సునాక్ బ్రిటన్ ప్రధానిగా ఉన్నారు. ఆయన వ్యక్తిగత సహాయకుడు వాటిని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే సెప్టెంబరులో పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. విచారణ క్రమంలో.. మెయిళ్లు పంపినట్లు తనకు గుర్తే లేదని, ఆ సమయంలో మద్యం మత్తులో ఉన్నట్లు అతడు పేర్కొన్నాడు. అయితే, గత నెల కోర్టు ముందు హాజరైన సందర్భంలో తన నేరాన్ని అంగీకరించాడు. ఈ క్రమంలోనే గత బుధవారం కోర్టు అతడికి 14 వారాల జైలుశిక్ష విధించింది. 20 రోజులు పునరావాస కేంద్రంలో



గడపాలని, మాదకద్రవ్యాల రిహాబిలిటేషన్ కోర్సును కూడా పూర్తి చేయాలని ఆదేశించింది. అదేవిధంగా రెండేళ్లపాటు రిషి సునాక్‌కు, ఆయన కార్యాలయానికి దూరంగా ఉండాలని పేర్కొంది. "ప్రజాప్రతినిధితో నేరుగా సంప్రదించే సౌకర్యమనేది ప్రజాస్వామ్యానికి మూలస్తంభం లాంటిది. దాన్ని దుర్వినియోగం చేయడం.. ప్రజాస్వామ్య ప్రక్రియకు హాని కలిగిస్తుంది" అని కోర్టు తన తీర్పు సమయంలో వ్యాఖ్యానించింది. అయితే, జైలుశిక్ష అమలును ఏడాది కాలానికి నిలిపేసింది.

## కాళేశ్వరం కమిషన్ నివేదిక...

# హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు

**హైదరాబాద్, ఆగష్టు 19 (భారత శక్తి):** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్లు హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయి. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదని, ఆ కమిషన్ సమర్పించిన నివేదికను కొట్టివేయాలని వారు కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు కేసీఆర్, హరీశ్ రావు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వారు ఆరోపించారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ విధంగా ఉందని వారు పేర్కొన్నారు. కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదికకు ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను స్వీకరిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# సింధు జలాల ఒప్పందం: నెహ్రూపై మరోసారి విరుచుకుపడ్డ ప్రధాని మోదీ

* సింధు జలాల ఒప్పందం నెహ్రూ చేసిన చారిత్రక తప్పిదం అన్న ప్రధాని మోదీ
* దేశాన్ని నెహ్రూ రెండుసార్లు విభజించారని తీవ్ర విమర్శలు
* ఒప్పందం వల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణ
* మోదీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ప్రియాంక గాంధీ
* గతాన్ని వదిలి ప్రస్తుత సమస్యలపై మాట్లాడాలని కాంగ్రెస్ డిమాండ్

**ఢిల్లీ, ఆగష్టు 19 (భారత శక్తి) :** భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో నెహ్రూ చారిత్రక తప్పిదానికి పాల్పడ్డారని, తద్వారా దేశ రైతాంగానికి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. మంగళవారం జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ లైబ్రరీ భవనంలో జరిగిన ఈ సమావేశంలో మోదీ మాట్లాడుతూ, "నెహ్రూ దేశాన్ని ఒకసారి కాదు, రెండుసార్లు విభజించారు. మొదట రాడ్‌క్లిఫ్ లైన్‌తో, ఆ తర్వాత సింధు జలాల ఒప్పందంతో దేశానికి నష్టం చేకూర్చారు" అని వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం కింద సింధు నది జలాల్లో 80 శాతం నీటిని పాకిస్థాన్‌కు ధారాదత్తం చేశారని ఆయన మండిపడ్డారు. ఆ తర్వాత తన కార్యదర్శి వద్ద ఈ ఒప్పందం వల్ల ఎలాంటి ప్రయోజనం కలగలేదని నెహ్రూ స్వయంగా తన తప్పును అంగీకరించారని మోదీ తెలిపారు. ఈ ఒప్పందం పూర్తిగా రైతు వ్యతిరేకమని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మోదీ మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచారని విమర్శించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం వచ్చాకే వారి అభివృద్ధి మొదలైందని అన్నారు. ఎన్డీయే హయాంలో దేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందని అన్నారు.

*** నెహ్రూను నిందించడం అలవాటుగా మారింది: ప్రియాంక**

ప్రధాని మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ తీవ్రంగా స్పందించారు. 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, తమ బాధ్యతల నుంచి తప్పించుకోవడానికే పదేపదే నెహ్రూను నిందిస్తోందని ఆమె విమర్శించారు. "గతాన్ని పదేపదే తవ్వడం మానేసి, వర్తమానంలో జరుగుతున్న విషయాలపై సమాధానం చెప్పాలి. ఓట్ల దొంగతనం ఆరోపణలపై ఎందుకు మౌనంగా ఉన్నారు? ప్రజలకు జవాబుదారీగా ఉండాలి" అని పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ ప్రియాంక డిమాండ్ చేశారు.

# చంద్రబాబు, జగన్, పవన్ కల్యాణ్‌లకు విజ్ఞప్తి చేస్తున్నా : రేవంత్ రెడ్డి కీలక సూచన

**హైదరాబాద్, ఆగష్టు 19 (భారత శక్తి)** "చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌లకు విజ్ఞప్తి చేస్తున్నా. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగు వాడిని గెలిపించుకుందాం" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగు వ్యక్తిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం వచ్చిందని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఇండియా' కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒకవైపు, రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరోవైపు ఉందని ఆయన అన్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటిపైకి వచ్చి 'ఇండియా' కూటమి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. టీడీపీ, వైసీపీ, బీఆర్ఎస్, మజ్లిస్ సహా అన్ని పార్టీలు జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఆనాడు ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. నంద్యాల ఉప ఎన్నికల్లో పీవీపై పోటీ పెట్టకుండా గెలిపించారని తెలిపారు. తెలుగు వ్యక్తి అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో ఎన్టీఆర్ సహకరించారని తెలిపారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తిగా సహకరించాలని ముఖ్యమంత్రి అన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారని, న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలు అందించారని తెలిపారు.

# 'ఆ ఫేక్ యాప్‌తో జాగ్రత్త'.. బలగాలకు 'సీఆర్పీఎఫ్' అలర్ట్

ఢిల్లీ, ఆగష్టు 19 (భారత శక్తి): ఓ అనధికారిక యాప్ విషయంలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ అప్రమత్తమైంది. సీఆర్పీఎఫ్‌కు చెందిన ప్రామాణిక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో ఒకదానిని అనుకరించేలా ఆ యాప్ ఉందని పేర్కొంది. సిబ్బంది వ్యక్తిగత, సంస్థాగత వివరాలను సేకరించడం ద్వారా అది భద్రతాపరంగా తీవ్రమైన ముప్పును కలిగించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరించాలంటూ 3.25 లక్షల మంది సిబ్బందికి సూచించింది. 'సంభవ్ అప్లికేషన్ రైటర్' పేరిట ఓ యాప్‌పై వాట్సప్, యూట్యూబ్ సహా ఆయా ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలలో ప్రచారం జరుగుతోందని సీఆర్పీఎఫ్ ఐటీ విభాగం అడ్వైజరీ జారీ చేసింది. ఆ అప్లికేషన్‌ను తాము రూపొందించలేదని, వినియోగానికి కూడా సిఫార్సు చేయలేదని ఓ అధికారి తెలిపారు. ఆన్‌లైన్ ప్లే స్టోర్‌ల నుంచి దాన్ని తొలగించాలని ప్రభుత్వ సైబర్ భద్రతాసంస్థలను కోరినట్లు వెల్లడించారు. 'సీఆర్పీఎఫ్ సంభవ్' పేరిట అసలైన యాప్ వినియోగంలో ఉంది. బలగాలు, ఇతర సిబ్బంది వేతనాలు, సెలవులు, బదిలీలకు అర్హత వంటి వ్యక్తిగత, అడ్మినిస్ట్రేటివ్ వివరాలను పరిశీలించేందుకు దాన్ని ఉపయోగిస్తారు. అయితే.. 'సంభవ్ అప్లికేషన్ రైటర్' పేరిట చక్కర్లు కొడుతున్న నకిలీ యాప్.. సిబ్బందికి ఉపయుక్తంగా ఉంటుందని చెబుతూ వారి వివరాలు అడుగుతోందని సీఆర్పీఎఫ్ తన అడ్వైజరీలో పేర్కొంది. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది.

# ఓ వ్యక్తి తిరుమల శ్రీవారికి 121 కిలోల బంగారం ఇస్తున్నాడు..

**మంగళగిరి, ఆగష్టు 19 (భారత శక్తి)** కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వర స్వామికి ఓ అజ్ఞాత భక్తుడు అత్యంత భారీ విరాళాన్ని సమర్పించనున్నారు. ఏకంగా 121 కిలోల మేలిమి బంగారాన్ని స్వామివారికి కానుకగా ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఈ ఆసక్తికర విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వెల్లడించారు. మంగళగిరిలో మంగళవారం జరిగిన 'పీ4' (ప్రజలు, ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం) కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ఆ అజ్ఞాత భక్తుడి గురించి కొన్ని వివరాలు పంచుకున్నారు. "నాకు బాగా తెలిసిన ఒక భక్తుడు ఉన్నారు. ఆయన ఒక కంపెనీ పెట్టాలనుకుని, ఎంతో కష్టపడి స్థాపించారు. వ్యాపారంలో విజయవంతం అయ్యారు. ఇటీవల తన కంపెనీలోని 60 శాతం వాటాను విక్రయించారు. దాని ద్వారా ఆయనకు సుమారు 1.5 బిలియన్ డాలర్లు, అంటే మన కరెన్సీలో దాదాపు 6 కోట్ల రూపాయలు వచ్చాయి" అని తెలిపారు. "ఈ సంపద అంతా తనకు ఆ వెంకటేశ్వర స్వామి దయ వల్లే వచ్చిందని ఆయన ప్రగాఢంగా విశ్వసించారు. అందుకే స్వామివారికి తిరిగి కృతజ్ఞతగా ఏదైనా సమర్పించుకోవాలని భావించారు. ఈ క్రమంలోనే 121 కిలోల బంగారాన్ని విరాళంగా ఇస్తున్నారు. దీని విలువ సుమారు రూ. 150 కోట్లు ఉంటుంది. అయితే, తన పేరును ఎక్కడా బయటపెట్టవద్దని ఆయన ఒక లేఖ ద్వారా స్పష్టంగా కోరారు" అని చంద్రబాబు వివరించారు. ఈ విరాళం గురించి మరిన్ని ఆసక్తికర విషయాలను చంద్రబాబు పంచుకున్నారు. "సాధారణంగా తిరుమలలో స్వామివారికి రోజుకు సుమారు 120 కిలోల ఆభరణాలు అలంకరిస్తారు. యాదృచ్ఛికంగా ఈ భక్తుడు కూడా 121 కిలోల బంగారం ఇస్తున్నారు. బహుశా ఈ విషయం ఆయనకు తెలిసి ఉండకపోవచ్చు. ఒకే వ్యక్తి ఇంత పెద్ద మొత్తంలో విరాళం ఇస్తున్నారంటే, అది ఆయనకు దేవుడిపై ఉన్న అపారమైన నమ్మకానికి నిదర్శనం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

# విజేతలకు మెడల్స్ అందజేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, ఆగష్టు 19 (భారత శక్తి): వనస్థలిపురం స్కేటింగ్ రింగ్ లో మొదటి తెలంగాణ రోలర్ స్కేటింగ్ & ఇన్‌లైన్ హాకీ ఇండిపెండెన్స్ కప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ ముగింపు రోజు గౌరవ అతిథిగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై, ఆటగాళ్లను ప్రోత్సహించి, విజేతలకు మెడల్స్‌ను అందజేశారు.ఆయన మాట్లాడుతూ, ఆటగాళ్లలో ఉన్న ప్రతిభను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మెరుగైన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వనస్థలిపురం స్కేటింగ్ రింగ్ ను ఇండోర్ రింగుగా మార్చడానికి తన వంతు కృషి చేస్తానని,అన్ని సదుపాయాలు కల్పిస్తానని, దానితో పాటు





పిల్లలకు, యువతకు ఉపయోగపడేలా నూతన గ్రౌండ్స్ అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ ఛైర్మెన్ టంగుటూరి నాగరాజుని, జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున ఈవెంట్‌కు సహకరించిన స్పాన్సర్ జక్కిడి రఘువీర్ రెడ్డిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మల్లారెడ్డి, తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామకృష్ణ, రంగారెడ్డి జిల్లా ఒలింపిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మనోహర్,టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్ రెడ్డి,భారీ సంఖ్యలో అభిమానులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రేక్షకులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సివిల్ కాంట్రాక్టర్ హవా.!



- అనుభవం లేదా.! అయిన గుత్తేదారు కావచ్చు
- ఫైల్ తో నోటు వెళితే సరి.! సంతకాలతో పరిగెత్తుకుంటూ వస్తది.!
- కాంట్రాక్టర్ లైసెన్స్ కీ రెడీ.! పరిజ్ఞానం లేకున్నా వర్కుల్లో నాణ్యత దేవేడెరుగు.!
- సింగరేణి కాంట్రాక్టు పనుల్లో 'వడ్డాణం'.!
- అందరికి ఆయనే అందాలం,
- చోట మోటా నేతలే నేటి కాంట్రాక్టర్ల అవతారం
- మూణ్నాళ్ల ముచ్చటగానే సివిల్ వర్కులు
- దృష్టి సారించని విజిలెన్స్ అధికారులు
- సిఎండి సార్.. జరదేకో.. జీ.!

**మణుగూరు ఆగస్టు 19 (భారతశక్తి):** మణుగూరు ఏరియాలో సింగరేణి సంస్థ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపుతుందనేది అందరినోట నానుడిమాట. కానీ మణుగూరు ఏరియాలో మాత్రం కొందరి సివిల్ కాంట్రాక్టర్ల జీవితాల్లో వెలుగులు నింపుతుంది. జియం కార్యాలయంలోని సివిల్ డిపార్ట్మెంట్ లో పాగా వేసిన ఓ సివిల్ కాంట్రాక్టర్ చోటా మోటా నేతలకు లైసెన్స్ కీ ఇప్పించి తన అనుభవాన్ని ఇస్తారలో వడ్డించి పంచుతున్నారు. సివిల్ వర్క్ లపై జ్ఞానం, పరిజ్ఞానం లేని పరిచయస్తులకు క్లాస్ 4గా కాంట్రాక్టు లైసెన్స్ కీ ఇప్పించేందుకు భారీ నగదు చేతులు మారుతున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. క్లాస్ 4 కాంట్రాక్టర్ గా అవతార మెత్తేందుకు వచ్చిన వారి దగ్గర అందినకాడికి ముడుపులు దండుకొని క్లాస్ 1 కాంట్రాక్టర్ల దగ్గర నుండి సంబంధించిన అధికారుల వరకు తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా సివిల్ డిపార్ట్మెంట్ లో వ్యవహారం సాగుతోందని వినికిడి.

*** ఎక్స్పీరియన్స్ లేటర్ కోసం భారీ వసూళ్లు**

సింగరేణి సంస్థలో సివిల్ కాంట్రాక్టర్ గా వర్కులు చేయాలంటే క్లాస్ 1 కాంట్రాక్టర్ల దగ్గర సూపర్వైజర్ పని చేసిన అనుభవం ఉండాలి. క్లాస్ 1 కాంట్రాక్టర్ల లేటర్ ప్యాడ్ పై ఇచ్చే అనుభవం సర్టిఫికేట్ తో క్లాస్ 4 కాంట్రాక్టర్ లైసెన్స్ కోసం సివిల్ డిపార్ట్మెంట్ లో సంబంధించిన అధికారులు సర్టిఫై చేసి సంతకాలతో కూడిన ధ్రువీకరణ పత్రం జారీ చేస్తారు. ఏరియా సివిల్ అధికారులు ఇచ్చిన ధ్రువీకరణ పత్రాలను కొత్తగూడెం కార్యాలయం కు పంపిస్తారు. అక్కడ సంబంధించిన డైరెక్టర్, జియంల సంతకాలతో క్లాస్ 4 సివిల్ కాంట్రాక్టర్ గా లైసెన్స్ సర్టిఫికెట్ మంజూరు చేయడం జరుగుతుంది. కానీ ఇదంతా క్లాస్ 1 కాంట్రాక్టర్ దగ్గర పని చేసిన అనుభవం, పరిజ్ఞానం గలవారికి మాత్రమే ఇలాంటివి మంజూరు చేయాలి. ఈ తతంగం వెనుక ఓ క్లాస్ 1 సివిల్ కాంట్రాక్టర్ చోట మోటా నేతలు, అనుభవం లేని పరిచయస్తులతో దొడ్డి దారిన క్లాస్ 4 లైసెన్స్ లు తీసుకుంటున్నారు. ఈ లైసెన్సుల కోసం భారీగా ముడుపులు దండుకున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ముడుపులను వడ్డాణం హస్తగతలతో అధికారులకు వడ్డించడంలో దిట్ట అన్నట్లు తోటి కాంట్రాక్టర్లు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.





*** నాణ్యతకు తిలోదకాలు**

క్లాస్ 4 సివిల్ కాంట్రాక్టర్లు టెండర్లు దక్కించుకున్న వర్కులకు నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడంతో పనులు మూణ్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోతున్నాయి. గతంలో కోడి పుంజుల వాగు బ్రిడ్జి నిర్మాణం చేసిన సంగతి పాఠకులకు తెలిసిన విషయమే. మైనింగ్ లో సివిల్ వర్కుల్లో టెండర్లు దక్కించుకున్న క్లాస్ 4 కాంట్రాక్టర్లు 25 శాతం ఖర్చు పెట్టి మిగతా 75 శాతం తమ జేబుల్లో వేసుకుంటున్నారని సమాచారం. 25 శాతం ఖర్చు చేసిన పనుల్లో నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు ఇవ్వడంతో నిధులు నీళ్లపాలవుతున్నాయి. కాంట్రాక్టర్లు ఫీల్డ్ మీదకు వెళ్ళకుండానే పనుల్లో క్వాలిటీని తనిఖీలు చేసే ఇంజనీర్లను, సంబంధించిన అధికారులకు కాంట్రాక్టర్లు ఇచ్చే తాయిలాలకు ప్రసన్నం అవుతూ బిల్లులకు ఆమోదం ముద్ర వేస్తున్నారు. విజిలెన్స్ అధికారులు క్లాస్ 1 సివిల్ కాంట్రాక్టర్లపై దృష్టి సారిస్తే అనేక అవినీతి అక్రమాలు వెలుగులోకి వస్తాయని పలు కార్మిక సంఘాల నేతలు చర్చించుకుంటున్నారు. సిఎండి సార్ మణుగూరు సింగరేణి ఏరియాపై దృష్టి పెట్టండి, సివిల్ డిపార్ట్మెంట్ లో జరిగే అవకతవకలు, అవినీతి అక్రమాలకు చెక్ పెట్టాలని, అభివృద్ధికి కొరకు ఖర్చు చేసే నిధులు దుర్వినియోగం కాకుండా కాపాడాలని పలు కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు.

# మహానగర అభివృద్ధికి.. అడ్డుగోడగా నిలుస్తున్న జీ.హెచ్.ఎం.సి. అవినీతి

- మసకబారిపోయిన ప్రతిష్టాత్మక జీ.హెచ్.ఎం.సి. ప్రతిష్ట..
- నగర ప్రజలకు అత్యున్నత సేవలు అందించేందుకు జీ.హెచ్.ఎం.సి. ఏర్పాటు..
- అధికారుల అవినీతితో మురికికూపంగా మారిపోయిన వైనం..
- సామాన్యులకు చుక్కలు చూపిస్తున్న జీ.హెచ్.ఎం.సి. యంత్రాంగం..
- బర్త్ సర్టిఫికేట్ మొదలు ఇంటి నిర్మాణ అనుమతుల వరకూ లంచాల ప్రసహానం..
- ముడుపులు చెల్లించనిదే చలనం లేకుండా పోతున్న అనేక దస్త్రాలు..
- ఎన్ని కథనాలు రాసినా.. ఎన్ని ఆధారాలు చూపించినా ఫలితం శూన్యం..
- మరీ బరితెగించి ప్రవర్తిస్తున్న టౌన్ ప్లానింగ్ విభాగ ఉద్యోగులు..
- వీరికి చట్టాలంటే లెక్కలేదు.. న్యాయస్థానాలంటే గౌరవం లేదు..
- పత్రికలంటే పట్టింపులేదు.. ప్రభుత్వంపై నమ్మకం లేదు..
- యథా రాజా తథా ప్రజా అన్న చందాన పరిస్థితులు నెలకొన్నాయి..
- ప్రభుత్వాలు అవినీతి మయం అవుతుంటే వీళ్ళెందుకు సక్రమంగా పనిచేస్తారు..
- గ్రేట్ అని చెప్పకోవడానికి తప్ప ఎందుకూ పనికిరాని వ్యవస్థగా జీ.హెచ్.ఎం.సి.
- " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " అందిస్తున్న ప్రత్యేక అవినీతి కథనం..



**హైదరాబాద్, ఆగష్టు 19 (భారత శక్తి) :** హైదరాబాద్ నగరం దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న మహానగరాల్లో ఒకటి. మౌలిక వసతులు, అంతర్జాతీయ స్థాయి ఐటీ సౌకర్యాలు, రియల్ ఎస్టేట్ రంగంలో పెరుగుతున్న అవకాశాలు.. ఇవన్నీ కలిపి హైదరాబాద్‌ను ఒక ప్రత్యేకమైన స్థాయికి చేర్చాయి. అయితే, ఈ అభివృద్ధి వెనుక ఒక చేదు వాస్తవం దాగి ఉంది. అదే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో పెరుగుతున్న అవినీతి. వాటిల్లో మచ్చుకకు కొన్ని చూద్దాం..

*** భవన అనుమతులు కావాలంటే లంచం ఇచ్చుకోక తప్పదు :**

జీహెచ్ఎంసీ వద్ద భవన అనుమతులు తీసుకోవడం కోసం ప్రజలు నెలల తరబడి తిరగాల్సి వస్తుంది. నిబంధనలకు విరుద్ధంగా పెద్ద పెద్ద అపార్టుమెంట్లు, కమర్షియల్ కాంప్లెక్సులు సులభంగా అనుమతులు పొందుతుండటం ఒక పెద్ద ప్రశ్నగా మారింది. అధికారులకు "లంచం" అందితేనే ఫైళ్లు కదులుతున్నాయన్న ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయి.

*** కాంట్రాక్టుల కేటాయింపులో అవకతవకలు :**

రోడ్ల మరమ్మత్తులు, డ్రైనేజీలు, కాల్వల పనులు వంటి టెండర్లలో కూడా అవినీతి బాగా విస్తరించింది. నిబంధనలకు విరుద్ధంగా కొన్ని కాంట్రాక్టర్లు ప్రత్యేక ప్రాధాన్యం పొందుతుండటం, పనుల నాణ్యత లేకపోవడం వల్ల ప్రజా ధనం వృథా అవుతోంది. వర్షాకాలం వస్తే రోడ్లు చెదిరిపోవడం, వంతెనల దగ్గర నీరు నిల్వ కావడం ప్రజలకు నరకాన్ని చూపిస్తున్నాయి..

*** ప్రజల సాధారణ జీవితానికి భారంగా మారుతున్న అవినీతి :**

జనన, మరణ సర్టిఫికెట్లు, ఆస్తి పన్ను క్లియరెన్స్, వ్యాపార లైసెన్సులు.. ఇలా చిన్న చిన్న పనులకూ అధికారుల వద్ద లంచం లేకుండా పని జరగడం కష్టమైపోయింది. ఈ కారణంగా సాధారణ ప్రజలకే అదనపు భారమవుతోంది.



*** చెత్త సేకరణ.. బలైపోతున్న పారిశుధ్యం :**

నగరంలో చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణలో కూడా అవినీతి జోరుగా ఉందని పౌర సంఘాలు ఆరోపిస్తున్నాయి. వాహనాలు, కాంట్రాక్టులు, శానిటేషన్ పనుల్లో అవకతవకలు ఉండటంతో నగరానికి శుభ్రత లేకపోవడం స్పష్టంగా కనిపిస్తోంది.

*** పారదర్శకత కావాలని నినదిస్తున్న ప్రజలు :**

సామాజిక వేత్తలు గొంతు చించుకుని అరుస్తున్నారు.. జీ.హెచ్.ఎం.సి.లో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఉండాలి.

టెండర్లు పూర్తి పారదర్శకంగా నిర్వహించాలి. సేవలన్నీ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండేలా చేసి, మధ్యవర్తులు, లంచాలకు తావు లేకుండా చూడాలి. అవినీతిపరులపై కఠిన చర్యలు తీసుకుని మిగతా వాళ్ళు అవినీతి పదం జపించాలంటే భయపడేలా చేయాలి..

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నగర అభివృద్ధి, రహదారులు, డ్రైనేజీలు, మురుగునీటి వ్యవస్థ, భవన అనుమతులు, శానిటేషన్, పార్కులు, వీధి లైటింగ్ వంటి అనేక బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలి.. ఈ నిర్వహణను ప్రభుత్వం పర్యవేక్షించాలి.. మరీ ముఖ్యంగా అక్రమ కట్టడాలకు అనుమతులు ఇవ్వడం, అధిక ఫీజులు వసూలు చేయడం, నిబంధనలు ఉల్లంఘించి భవనాలు నిర్మించడానికి సహకరించడం. జరుగుతోంది.. టౌన్ ప్లానింగ్ విభాగాన్ని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.. ప్రభుత్వ భూములు, నలభై అడుగుల రోడ్లపై అక్రమ కట్టడాలు ఏర్పాటుకు అనుమతించడం. అసైన్డ్ భూముల్లో సైతం నిర్మాణ అనుమతులు ఇవ్వడం.. డబ్బు, రాజకీయ పలుకుబడికి జీ.హెచ్.ఎం.సి. దాసోహం అవడం జరుగుతోంది.. దీంతో నగర అభివృద్ధి పనులు నాణ్యత లేని విధంగా సాగుతున్నాయి. రోడ్లు తరచూ పాడవుతున్నాయి. వర్షాకాలంలో నీటిమునిగిన సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రజలకు అసౌకర్యం, ప్రభుత్వ నిధుల వృథా.

హైదరాబాద్ ప్రపంచస్థాయి నగరమని చెప్పుకోవాలంటే కేవలం రోడ్లు, భవనాలు, ఫ్లైఓవర్లు ఉంటే చాలదు..నిజమైన అభివృద్ధి అంటే పారదర్శక పాలన. జీ.హెచ్.ఎం.సి.లో పేరుకుపోయిన అవినీతిని నిర్మూలిస్తేనే నగరం ప్రజలకు సౌకర్యాలతో పాటు భద్రత, శుభ్రత, అభివృద్ధి కలిగిన నిజమైన "గ్లోబల్ సిటీ"గా నిలుస్తుంది. ఇది ప్రభుత్వాలు గుర్తించాలి.. మేధావుల ఆందోళన, అమాయక ప్రజల ఆవేదన అర్థం చేసుకోవాలని ఆశిస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ"..

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.